

2వ పేజీలో...

## శాశ్వత ఆదాయానికి ఆయిల్ పామ్ సాగు ఉత్తమ మార్గం

**రైతు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుంది..**

**జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి..**

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, నవంబర్ 13 ప్రభాతవార్త: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 14, నవంబర్ 2025 16 పేజీలు




**పాఠశాలల సమగ్రాభివృద్ధి జరగాలి**

**వచ్చే విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తవ్వాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాల మిగులు పనులు పూర్తి చేయాలి**

**ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం**

# ఇందిరా మహిళా డెయిరీని.. ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్13

ఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ముదిగొండ మండలం గంధసిరిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా

16 లో..



2వ పేజీలో..

# పేదలకు భరోసా

**రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



నేలకొండపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త

పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తూ ప్రభుత్వ పాలన సాగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మంగాపురంతండా గ్రామం నందు రూ.30లక్షలతో, బుద్దారం గ్రామం నందు రూ.15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం, నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద 58 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల 29 వేలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

# చిన్ననీటి వనరుల లెక్కింపు

**నెల రోజులపాటు కొనసాగనున్న లెక్కింపు**

**ఐదు సంవత్సరాలకోసారి నిర్వహణ**

**సిబ్బందికి శిక్షణ ఇచ్చిన అధికారులు**

**వివరాలు యాప్‌లో నమోదు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త

వ్యవసాయ రంగానికి చిన్న నీటి వనరుల అవసరం ఎంతగానో ఉంది. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. చెరువులు, కుంటలు, బోర్లు, వ్యవసాయ బావులపై ఆధారపడి వరి తోపాటు ఇతర పంటలు సాగు చేస్తున్నారు. సాగునీటి సౌకర్యం ఉంటేనే వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది. లేనిపక్షంలో



2వ పేజీలో..

## పేద ప్రజలకు భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి..)**

పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. గత 20 నెలల కాలంలో రూ.57 లక్షలతో మంగాపురంతండా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసామని ఆయన చెప్పారు. మంగాపురంతండా నుంచి నాచేపల్లి వరకు రూ.4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రాయగూడెం నుండి మంగాపురంతండా వరకు రూ.2 కోట్ల 22 లక్షలతో బీటీ రోడ్డు పనులు పూర్తి చేసామని చెప్పారు. గ్రామంలో రూ.7 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మించామని, 22 నెలల కాలంలో మంగాపురం తండా అభివృద్ధికి రూ.7 కోట్ల 65 లక్షలు మంజూరు చేసి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన చెప్పారు. బుద్ధారం గ్రామంలో రూ.26 లక్షలుతో సిసి రోడ్లు నిర్మించామని ఆయన చెప్పారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని, రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు రూ.500లు బోనస్ , రైతు భరోసా క్రింద రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని అని చెప్పారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని ఆయన తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం పెద్దపీట వేసి పని చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు జిల్లా కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారా ములు, మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటే శ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఆర్ఐలు ఆలస్యం మధుసూదనరావు, అల్లం రవికుమార్ ,జిపిఓ షేక్. జానిమియా జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ , బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడు కొండలు, మైసా శంకర్, నంబూరి రామారావు, గుండా బ్రహ్మం, మామిడి వెంకన్న, చిట్టెంశెట్టి వెంకటేష్, ఆరెకట్ల గురవయ్య, ఎన్నికె జానకిరామయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజని, రాధాకృష్ణ, బోయిన వేణు, కడియాల నరేష్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి కోదాడ డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలి

***మునగాల , నవంబర్ 13, ప్రభాతవార్త :***

ఈ నెల 16వ తారీఖున కోదాడ పట్టణంలో జరిగే ప్రజానాట్యమండలి డివిజన్ మహా సభలను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి.రాంబాబు కోరారు. ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 82 వసంతాలుఅయిందన్నారు. అవిశ్రాంత ప్రస్థానం ప్రజానాట్య మండలి దేశంలోనే అత్యధిక సాంస్కృతిక బృందాలు ప్రజలను చైతన్య పరచడంలో ముందున్నారన్నారు. విద్యాభివృద్ధి, మూఢనమ్మకాల నుంచి ప్రజలను చైతన్యం చేయడంలో ముందున్నారన్నారు. మండల పరిధిలోని నేలమర్రి లో మహాసభవిజయంతానికే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ప్రజానాట్యమండలి మాజీ డివిజన్ కార్యదర్శి బచ్చలకూర స్వరాజ్యం, కళాకారులు బి నాగమణి, బి మంగమ్మ ,బి లింగమ్మ ,బి ఎల్లమ్మ ,బి సురేష్ ,బి హరీష్ బి ప్రసాద్ డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షులు బి సురేందర్, బి గోవర్ధన్ ,ఆర్ లక్ష్మి, బి భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరత్నం మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

***మునగాల ,నవంబర్ 13, ప్రభాతవార్త :***

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రాంపంగు వెంకటరత్నం మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. గురువారం నేలమర్రి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రాంపంగు వెంకటరత్నం (80) అనారోగ్యంతో మృతి చెందారు. మృత దేహం పై సిపిఎం పార్టీ ఎర్రజెండాను కప్పి వారికి విప్లవ జోహార్లు అర్పించారు. తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం,ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలలో పేద పక్షాన ప్రజలకు అండా నిలిచి కష్టజీవుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా పార్టీ మార్గమని ఎంచుకున్నారన్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టుపల్లి ఉపేందర్, మండవ వెంకటాద్రి, ఎం గోపయ్య, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు బి రాంబాబు, వ్యకాస జిల్లా నాయకులు బి రామ్ చరణ్,సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు బట్టుపల్లి సుందరయ్య, బి సుధాకర్,కె కోటయ్య, బి మాధవి, మదార్ సికిందర్, మల్సూర్, బి నరేష్, రాములు, వెంకటేశ్వర్లు, ఎస్.కె నబి, పాల్గొన్నారు.

## చిన్న నీటి వనరుల లెక్కింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

భూములను బీళ్లు గా ఉంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. వర్షాలు కురవకపోయినా, నీటి సౌకర్యం లేకపోయినప్పటికీ సాగు చేయటం ఇబ్బందిగానే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే చిన్న నీటి వనరులకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అధికారులు సర్వేకు షెడ్యూల్ ఖరారు చేసి చిన్న నీటి వనరుల గణన ప్రారంభించారు. జిల్లాలో చెరువులు, కుంటలు, బావులను లెక్కిస్తున్నారు. ఈ సంవత్సరం అనుకున్న దానికంటే ఎక్కువగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు, బావులు జలకళను సంతరించుకున్నాయి. ఇప్పటికీ చిన్న నీటి వనరులన్నీ నిండుకుండల్లా ఉన్నాయి. యాసంగి పంటకు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు. గురువారం ప్రారంభమైన చిన్న నీటి వనరుల లెక్కింపు నెల రోజులపాటు జిల్లాలో కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. భారత ప్రభుత్వ పరిధిలోని జల శక్తి కార్యక్రమంలో భాగంగా జలగణన చేపడుతున్నారు. మాన్యువల్ పద్ధతిలో చిన్న నీటి వనరులను లెక్కించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నారు. జల శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చిన్న నీటి వనరులను లెక్కించటం జరుగుతుంది. 2017 -18 సంవత్సరంలో నీటి వనరుల గణన చేశారు. తిరిగి ఈనెల 13న గణన ప్రారంభించారు. గొట్టపు బావులు, ఓపెన్ బావులు, చెరువులు, చిన్నపాటి కుంటలు, రెండువేల హెక్టార్ల లోపు భూమికి సాగునీరు అందించే మినీ ప్రాజెక్టులను లెక్కించనున్నట్లు సిపిఓ అధికారులు పేర్కొన్నారు. లెక్కలు పూర్తి చేసిన తర్వాత నివేదికలను ప్రభుత్వానికి పంపుతారు. అంతేకాకుండా చిన్న నీటి వనరుల వివరాలను కేంద్ర జలశక్తి శాఖకు కూడా పంపనున్నారు. ఈ నివేదికల ప్రకారం కేంద్ర ప్రభుత్వము రానున్న రోజుల్లో రాష్ట్ర నేటి వనరుల రంగానికి పలు పథకాల కింద నిధులు మంజూరు చేయనున్నారు. ఈ లెక్కింపు ద్వారా గ్రామాల్లో ఎన్ని చిన్న నీటి వనరులు ఉన్నాయో స్పష్టమవుతుంది. నీటి సౌకర్యం ఎలా ఉందో కూడా అర్థమవుతుంది. ఈ వనరుల లెక్కింపుకు సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ పొందిన సిబ్బంది సర్వే చేస్తారు. సిపిఓ అధికారులే కాకుండా రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, సిపిఓ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. గ్రామ పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ టెక్నీషియన్లు, చిన్న నీటి వనరుల లెక్కింపు చేస్తున్నారు. వీరిని సమన్వయం చేసే బాధ్యతలను జిల్లాలోని మండల రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ప్రతిరోజు సర్వేలో సేకరించిన వివరాలను వెంటనే యాప్ లో నమోదు చేస్తారు. ఆన్లైన్లో కూడా నమోదు చేయనున్నారు. చెరువులన్నీ ఈ సంవత్సరం నిండుకుండల్లా ఉన్నాయి. ప్రతి సంవత్సరం వేసవిలో చెరువుల మరమ్మతులు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువుల మరమ్మతులకు, పునరుద్ధరణకు పూనుకుంది. చెరువుల్లో పూడిక తొలగింపు, చెరువు కట్టలు బలహీనంగా ఉంటే పటిష్టంగా తయారు చేయడం, తూముల మరమ్మతులు, కంపచెట్ల తొలగింపు తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. దీంతో చెరువుల్లో నీటి సామర్థ్యం కూడా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా చెరువుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. గ్రామాల్లో ఎక్కువ శాతం మంది రైతులు చెరువుల కింద వరి ఇతర పంటలు సాగు చేస్తున్నారు. రెండు పంటలు కూడా చెరువుల కింద సాగు చేసే రైతులు ఉన్నారు. దీంతో రైతులకు ఇబ్బంది కలగకుండా చెరువులను మరింత పటిష్టంగా తయారు చేసేందుకు ప్రతి సంవత్సరము వేసవికాలంలో మరమ్మతులు జరిపిస్తున్నారు. పలుచోట్ల చెరువులు ఆక్రమణకు గురికాగా అధికారులు అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. చెరువులు ఆక్రమణకు గురైతే వాటి కింద నిర్దేశించిన ఎకరాలకు నీరందని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే పలువురు ఫిర్యాదు మేరకు అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేస్తూ చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నారు. చిన్న నీటి వనరుల ప్రాధాన్యత అధికంగా ఉండటంతో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. వేసవి కాలంలో తాగు నీటి సమస్య ఏర్పడకుండా ఉండాలంటే చెరువుల్లో సామర్థ్యానికి తగ్గట్లు నీరు ఉండాలి.

## విద్యార్థులకు ప్రతిభా పరీక్షతో పాటు ఆటల పోటీల నిర్వహణ

***హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 13:***

అనుముల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాచారం కాంప్లెక్స్ స్థాయి ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ప్రతిభా పరీక్షతోపాటు వివిధ రకాల ఆటల పోటీల నిర్వహణ కార్యక్రమం గురువారం కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగిరెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాధికారి గుండ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలని నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. అదేవిధంగా స్థానిక కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి మాట్లాడుతూ జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ పోటీలలో ప్రతి ఒక్క విద్యార్థి తమ ప్రతిభాపాటవాలను వెలికి తీసే విధంగా సంబంధిత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ఉన్నతికి కృషి చేయాలని కోరారు.

## శాశ్వత ఆదాయానికి ఆయిల్ పామ్ సాగు ఉత్తమ మార్గం

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. గురువారం ఐ.డి.ఓ.సి. కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ఆయిల్ పామ్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు సమగ్ర కార్యచరణ అవసరం అని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 23 మండలాల్లో 21,329 మంది రైతులు 83,850 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారు అని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను 14,500 ఎకరాల లక్ష యంలో 8,163 ఎకరాల లక్ష్యాన్ని సాధించామని వివరించారు. జిల్లాలో ఉన్న 21 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ప్రతి సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ఏపిసీ నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట రైతులకు శాశ్వత ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని, దీర్ఘకాలిక ఆదాయం కోసం ఇది ఉత్తమ మార్గమని ఆయన వివరించారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 80,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతోందని, అందులో కనీసం 10,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. చిన్న, మధ్య తరహా రైతులు కనీసం ఒక ఎకరంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి, దానితోపాటు మునగను అంతర్పంటగా సాగు చేస్తే తక్కువ కాలంలోనే అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో ఎకరానికి 57 మొక్కలు నాటవలసి ఉంటుందని, దానికి సుమారు రూ.10,000 నుండి రూ.15,000 వరకు ఖర్చు అవుతుందని వివరించారు. అంతర్పంటగా మునగ సాగు చేపడితే ఏడు నెలల్లోనే పంట చేతికి వచ్చి ఆదాయం లభిస్తుందని తెలిపారు. "రైతులు ఆయిల్ పామ్ సాగుతో పాటు కూరగాయల సాగు, పశుపోషణ, కోళ్ల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ పద్ధతులు అనుసరిస్తే ఆదాయం విభిన్న మార్గాల్లో లభిస్తుంది. ఇది రైతు కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధిని అందిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొగ్రాల్ల గొప్ప గ్రామానికి చెందిన రైతు కొర్స వెంకటమ్మ అవలంబిస్తున్న సమీకృత వ్యవసాయ పద్ధతులను అభినందించారు. ఆమె విధానం ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేపడుతున్న ప్రతి రైతు అంతర్పంటగా మునగ సాగు తప్పనిసరిగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుతో కలెక్షన్ పాయింట్ల ఏర్పాటు సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి చొరవతో దమ్మపేట మండలంలో ఉపగ్రహ ఆధారిత మోడల్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్ ప్రారంభించబడిందని పేర్కొన్నారు. దీని ద్వారా మొక్కల పెరుగుదల వంటి అంశాలను సాంకేతిక పద్ధతిలో పర్యవేక్షి ంచడం సులభమవుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు అనేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపునకు వినూత్న చర్యగా, అత్యధిక ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించిన మూడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను గుర్తించి వారికి సోలార్ డ్రైయర్లు బహుమతిగా అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి మండలంలో ఆదర్శ రైతులను గుర్తించి, వారి విజయగాథలను ఇతర రైతులతో పంచుకోవాలి. ఆయిల్ పామ్ సాగు, అంతర్పంటలు, పశుపోషణ వంటి సమీకృత వ్యవసాయ విధానాలు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయి అని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సహకార శాఖ అధికారి శ్రీనివాస్, గోద్రెజ్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ఇన్చార్జ్ రామకృష్ణ, జిల్లా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి



*తల్లాడ, నవంబర్ 13, ప్రభాతవార్త*

నాణ్యతా ప్రమాణాలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన తల్లాడలో ఉన్న సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని మండల కమిటి ఆధ్వర్యంలో వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు రైతులకు తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పత్తి రైతులు రూ. 4 వేల నుండి రూ. 5 వేల వరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. నిబంధనలు సడలించి పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు నవంబర్ 14వ తేదీన సిసిఐ రీజనల్ ఆఫీస్, వరంగల్ ముందు జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, గుంటుపల్లి వెంకటయ్య, చల్లా నాగేశ్వరరావు, పేరసాని వెంకటయ్య, కుప్పాల నాగేశ్వరరావు, దగ్గుల నారాయణరెడ్డి, బెల్లంకొండ వీరసైదులు, దుగ్గిదేవర మురళీకృష్ణ, మూలగుండ్ల నాగేశ్వరరావు, వేల్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటిని సన్మానించిన సహచరులు



*తల్లాడ, నవంబర్ 13, ప్రభాతవార్త*

రెవన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సహచరులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఇటీవల జన్మదినోత్సవం జరుపుకున్న పొంగులేటిని తన మిత్ర బృందం స్వగ్రామంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొగ్గుల వెంకట రామిరెడ్డి, అమీరుద్దీన్, మునాఫ్, అబ్బాస్ తదితరులు పొంగులేటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, తప్పకుండా రావాలని పొంగులేటిని కోరగా వస్తానని హామి ఇచ్చినట్లు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తామందరినీ పొంగులేటి ఆప్యాయంగా పలకరించారని గుర్తు చేశారు.

## ఉచిత కళ్ళజోళ్ళ పంపిణి



*తల్లాడ, నవంబర్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎల్‌వి ప్రసాద్‌కు చెందిన ఆసుపత్రి వారు ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో గత నెలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వంద మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కోఆర్డినేటర్ రాయపాటి వినోద, అడ్మినిస్ట్రేటర్ దేవి చందర్‌రావు, టెక్నీషియన్ స్నేహ, పంచాయితీ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, ఆపద వెంకట రామారావు, తంబర్ల రమేష్, రామప్ప, భవాని, చీకటి రవికుమార్, గొర్ల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్టీరింగ్ లాక్.. ఆటోను ఢీకొన స్కూల్ బస్సు

*బోనకల్, ప్రభాతవార్త :*



వండంలంలో ని పొప్పకట్లపాలెం లో పెను ప్రమాదం తప్పింది చింతకాని మండలం నాగులవంచకు చెందిన నా ఒ ప్రైవేట్ స్కూల్ బస్ స్టీరింగ్ అకస్మాత్తుగా లాక్ పడింది దీంతో రోడ్డు పక్కన ఆగి ఉన్నఆటోను బస్సు ఢీకొంది బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో బస్సులో ఉన్న విద్యార్థులు పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

*మధిర నవంబర్ 13 ప్రభాతవార్త*



మధిర పట్టణంలోని ఫ్లైఓవర్ పై గురువారం మరమ్మతు కారణంగా నిలిపి ఉంచిన ఇసుక ట్రాక్టర్ ను ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో సిరిపురం గ్రామానికి చెందిన నీలం శివ అనే యువకుడు గాయపడ్డాడు. ట్రాక్టర్ను రోడ్డుపై అడ్డంగా నిలిపి ఉంచడం తో ద్విచక్ర వాహనదారుడు తప్పించే క్రమంలో ఎదురుగా వాహనం రావడంతో టక్కుకు ఢీకొని కిందపడిపోయాడు. ఇతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి :

*టేకులపల్లి,నవంబర్ 13, ప్రభాతవార్త :*



టేకులపల్లి మండల కేంద్రనికి చెందిన గుగులోతు రమేష్ కోయగూడెం పంచాయతీ రావులపాడు పాఠశాల లో ఎస్ జి టి పని చేస్తూ గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## విద్యార్థులలో అభ్యాసన ఫలితాల సాధన కు ఉపాధ్యాయులు కృషి చేయాలి



*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*

విద్యార్థులలో అభ్యసన ఫలితాల సాధన కు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి కోరారు.ఎఫ్ ఎల్ ఎన్,ఎల్ ఐపి పరిశీలనలో భాగంగా గురువారం కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు కొత్త లింగాల ప్రాథమి కోన్నత,మంగలి తండా ప్రాథమిక పాఠశా ల,పొన్నెకల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలను సందర్శించారు.ఈ సంద ర్భంగా తరగతి గదులలో బోధన తీరు తె న్నులను పరిశీలించారు.ఆయా తరగతి గది బోధనలో ఉపాధ్యాయులు అవలం బిస్తున్న పద్ధతులను పరిశీలించి అవసర మైన పలు సూచనలను అకాడమిక్ గైడె న్స్ రిజిస్టర్లో నమోదు చేయడం జరిగింది.అదే విధంగా ఉపాధ్యాయులు ప్రతిరోజు రాసే ఉపాధ్యాయుల డైరీలను పరిశీలిం చారు.ఒకరిద్దరివి అప్డేట్ లేకపోవడం గ మనించి అప్డేట్ చేసుకోవాలని సూచిం చారు.ప్రస్తుతం క్లీన్లినెస్ 5.0 మిషన్ నడుస్తున్నందున పాఠశాల పరిసరాలు, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ అదే విధంగా బోధన అభ్యసన ప్రక్రియలో విద్యార్థులను భాగస్వాములుగా చేయాలని తద్వారా మాత్రమే కృత్యాదార బోధన,అభ్యసన ఫలితాల సాధన సాధ్య మవుతుందని ఉపాధ్యాయులకు సూ చించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల, ఉపాధ్యా యులు, ఆయా పాఠశాల ల హెచ్ఎంలు,ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

## నేరాలు-దారుణాలు

## వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

*కామేపల్లి,నవంబర్ 13 ప్రభాతవార్త:*



విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి విద్యారం గంలో రాణించాలని పల్లె దవాఖాన డాక్టర్ సౌజన్య పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులంల బాలుర వసతి గృహంలో విద్యా ర్థులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వ హించారు.అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి ఆరోగ్య అంశాలపై పలు సూ చనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య సేవలను విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఆరోగ్య విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో స్థానిక హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస రావు,వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు,సిబ్బంది, పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మేకల మల్లి బాబు యాదవ్

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం పండితాపురం గ్రా మానికి చెందిన మండల కాంగ్రెస్ నాయ కులు శీలం పుల్లయ్య మనవరాళ్ల చి. రిత్విక పుష్పాలంకరణ,లిఖిత్ రోషన్ ల పంచ కట్టు వేడుక ఖమ్మంలో గురువారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి,మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవు లను అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు.కరోనా సంక్షోభ సమయం లోవారి కన్న తండ్రి శీలం ముత్తారావు కే వలం 27 సంవత్సరాల వయసులో మర ణించడం చాలా విషాదకరమని,అయి నా పిల్లలు ధైర్యంతో పాఠశాలకు వెళ్లి ఉ న్నతంగా ప్రథమ శ్రేణిలో చదవటం చాలా గొప్ప విషయమని అన్నారు. ఎలాంటి సహాయ సహకా రాలు కావాలన్నా తనను అడగమని,త ప్పకుండా సహాయం చేస్తానని వారి తల్లి అపర్ణ కు భరోసా కల్పించారు.ఈ కార్యక్ర మంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల వెంకటేశ్వర్లు,మండల మైనారిటీ నాయ కులు ఎస్.కె రబ్బానీ పాషా,మేకల లక్షీ ్మ నారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున,చల్ల మల్లయ్య, డేరంగుల తిరపయ్య,చల్ల పెద్ద మల్లయ్య, శీలం జమాలు,చొప్పరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## 15న తాళ్ల గూడెంలో హోమగుండం, పడిపూజ

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*


కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామం లో ఈనెల 15న నిర్వహిస్తున్న హోమగుం డం,పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిప్పళ్ళ శ్రీను గురుస్వామి కోరారు.తాళ్ళ గూడెం గ్రామం లో గురువారం నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ తాళ్ళగూడం గ్రామంలో తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ,హోమ గుం డం,పూజలు శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కామేపల్లి, కారేపల్లి,గార్ల, ఏన్కూ ర్,మండలాలతో పాటు జిల్లా నలుమూల ల నుండి అయ్యప్ప దీక్ష స్వాములు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల ని కోరారు.ఈ

## హాస్టల్ విద్యార్థులకు మెనూ సక్రమంగా పెట్టాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వసతి గృహంలో చదువుకునే విద్యార్థులకు మెనూ సక్రమంగా పెట్టాలని వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతిగృహం పరిసరాలను స్టోర్ రూమును రికార్డులను విద్యార్థులకు అందించే భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన స్వెటర్లు టోపీలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు.





సందర్భంగా హాస్టల్ వార్డెన్ తో తాసిల్దార్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కల్పించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**- సమయానుకూలంగా భోజనం వడ్డించాలి**

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి ఈ నెలలో జరిగే క్రీడలలో పాల్గొనేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్, పిల్లలకు వండిన ఆహారాన్ని పరిశీలించి సరదాగా పిల్లలతో వాలీబాల్ ఆడిన అనంతరం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందిస్తున్నందున విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థులకు సరఫరా చేసేముందు ఉపాధ్యాయులు మరియు పనిచేసే సిబ్బంది తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు చెప్పకుండా ఎవరు ఇష్టం వచ్చినట్టు బయటకు వెళ్లకూడదని, ఖాళీ సమయాలలో కెరీర్ గైడెన్స్ కి సంబంధించిన చార్టులు పరిశీలించి భవిష్యత్తులో మీరు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఇప్పటినుంచే ప్రిపేర్ కావాలని విద్యార్థులకు సూచించారు. సంబంధిత పీఈటీలు విద్యార్థులకు ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇచ్చి ఈ నెలలో జరిగే క్రీడలలో పాల్గొనేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, హెచ్ఎం సోమశేఖర్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు బర్ల వెంకటేశ్వర్లు అందించిన సేవలు అభినందనీయం

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్**

**- కార్మికులకు సేవలను అందించడంలో ఎప్పుడు ముందు అడుగు...**

**- జీఎం రఘు కార్మికుల సమక్షంలో ఘనంగా రిటైర్మెంట్ వేడుకలు**

బూర్గంపహాడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీ పురంలో గల ఫిమాకెం ఇండియా లిమిటెడ్ ఫ్యాక్టరీ నందు గత 27 సంవత్సరాలుగా కార్మికునిగా బర్ల వెంకటేశ్వర్లు అందించిన సేవలు అభినందనీయమని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. గురువారం లక్ష్మీ పురం గ్రామంలోని ఫిమాకెం ఇండియా లిమిటెడ్ నందు గత 27 సంవత్సరాలుగా కార్మికుడిగా, నేడు హై స్కిడ్ కార్మికుడిగా పని చేసిన బర్ల వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ వేడుకలను కార్మికుల సమక్షంలో ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి నుంచి కార్మికుడిగా విధులలో చేరి, కార్మికుల కొరకై అందరినీ కలుపుకొని ఫ్యాక్టరీలో ఏఐటియుసి యూనియన్ ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సమిష్టి నిర్ణయాలతో యూనియన్ బాగోగులను చూసి నేడు హై స్కిల్ కార్మికుడిగా అంచలంచలు ఎదిగి, ఫ్యాక్టరీ ఎదుగుదలలో తన వంతు కృషి చేసి నేడు రిటైర్డ్ అవుతున్న బర్ల వెంకటేశ్వర్లుకు కార్మికులు అంతా సంతోషంగా పదవీ విరమణ వీడ్కోలు తెలపడం హర్షనీయమని అన్నారు. అనంతరం ఫిమాకెం ఇండియా లిమిటెడ్ జీఎం రఘు మాట్లాడుతూ కార్మికులకు సేవలను అందించడంతో బర్ల వెంకటేశ్వర్లు ఎప్పుడు ముందు ఉండేవారని తెలిపారు. తన పదవి విరమణ జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలని



మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు మల్లికార్జున్, గద్దం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారాంరెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజ్, తోకల శ్రీను, యూనియన్ నాయకులు గద్దం వెంకటేశ్వర్లు, అప్పారావు, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల నుండి రాజమండ్రికు బస్సు సర్వీసు ప్రారంభం

**- ప్రారంభించిన ఎంవి ఐ వెంకట పుల్లయ్య**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

చర్ల నుండి రాజమండ్రి సర్వీస్ ను గురువారం నుంచి ప్రారంభమయింది.



ఈ సర్వీస్ ను భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య ప్రారంభించారు. చర్ల నుండి సాయంత్రం 4.40 నిమిషాలకు బయలు దేరి, భద్రాచలం, కుక్కునూరు, అశ్వారావు పేట మీదుగా రాత్రి



10.30 గంటలకు రాజమండి చేరుకుంటుందని డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. కావున ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని. అలాగే కార్తీక మాసం చివరి వారమైన ఈ నెల 16 ఆదివారం రాత్రి 8 గంటలకు పంచారామాలకు బస్సు బయలు దేరుతుందని ఆయన తెలిపారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధాన అర్చకుడు కోటి రామ స్వరూప్ ఆచార్యులు.. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు.



## భద్రాచలంలో ప్రమాదకర చెట్టు తొలగింపు చర్యలు

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, జయ భారతి ఆస్పత్రి పక్కనే రహదారిపై ప్రమాదకరంగా వాలి ఉన్న ఎండిపోయిన చెట్టును పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని గురువారం తొలగించారు. పంచాయతీ ఈవో శ్రీనివాసరావు స్వయంగా అక్కడే ఉండి పర్యవేక్షిస్తూ చెట్టు తొలగింపు పనులు చేపట్టారు. ఈ చెట్టు ఎండిపోవడంతో ఏ సమయంలోనైనా రహదారిపై పడే ప్రమాదం ఉండడంతో, ప్రయాణికుల ప్రాణ భద్రత దృష్ట్యా ముందుగానే చర్యలు తీసుకోవడం ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియాలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు





రుద్రంపూర్, నవంబర్ 13 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యతా వారోత్స వాలను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ యొక్క బొగ్గు నాణ్యతా వారోత్స వాలు 13 నుండి 19 తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కొత్తగూడెం ఏరియా జిఎం గారు నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సారధ్యంలో మన సింగరేణి సంస్థ దక్షి ణ భారత దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థగా దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు న్యాయమైన బొగ్గును గత 135 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకుందని, ప్రస్తుత పరిస్థితులు సింగరేణి సంస్థ బొగ్గు మార్కెట్లో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటుందని, అందువల్ల పోటీ తట్టుకునేందుకు ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా నాణ్యతా ప్రమాణమును అర్థం చేసుకొని సంస్థలో పని చేస్తున్న అందరూ కూడా తమ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో మట్టి, రాయిని వేరు చేసి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసి సంస్థ పురోభివృద్ధికి, సంస్థ గౌరవ మర్యాదలు పెరిగేలా వినియోగదారుల సంతృప్తి మేరకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పనిలో కూడా నాణ్యత పాటించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అదే విదముగా కొత్తగూడెం ఏరియా లోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో కూడా ఆయా గనుల మేనేజర్లు మరియు అధిపతులు ఉద్యోగులందరిచే నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించి, అందరిచే నాణ్యతా ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి గౌస్, ఎస్ఓటు జిఎం జి. వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, క్వాలిటి ఎస్.ఓ.ఎం కే.సత్యనారాయణ రాజు, ఇతర కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాధిపతులు, శాఖాధిపతులు, అధికారులు, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా సొధ ఆఫ్ లోడింగ్ కంపెనీ...

**- గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు**

రుద్రంపూర్, నవంబర్ 13 ప్రభాతవార్త: మొదటి షిఫ్ట్ లో కాలంచెల్లిన,ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని పోత లోడర్ పై గంప.అచ్చయ్య(35) అనే డ్రైవర్ లోడ్ తో వస్తుండగా అదుపుతప్పి పల్టీ పడింది దాంతో డ్రైవర్ కి తీవ్రగాయాలయ్యాయి,గాయాలపాలైన కాంట్రాక్ట్ కార్మికుడికి ఆక్సిడెంట్ రిపోర్ట్ రాయకుండా,సింగరేణి ఆసుపత్రిలో వైద్యం అందించకుండా ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించడంతో సొధ కంపెనీ పై తీవ్రస్థాయిలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు మండిపడ్డారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని కనీస రక్షణసూత్రాలు పాటించకుండా ఉత్పత్తిని ధ్యేయంగా పెట్టుకొని కార్మికుల ప్రాణాలతో సొధ ఆఫ్ లోడింగ్ కంపెనీ చలగాటం ఆడుతుందని అన్నారు, వీకే కోల్ మైన్ ఆఫ్ లోడింగ్ క్వారీలో అదుపుతప్పి బోల్తాపడిన లోడర్ నెంబర్11 కాలం చెల్లిన పాతది అని,ఆ లోడర్ కి ఎలాంటి ఫిట్నెస్ సర్టిఫికెట్ లేదు అని,కనీసం నంబర్ ప్లేట్ కూడా లేదని తెలిపారు,సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుడు విధులు నిర్వహించాలంటే కొన్ని నిబంధనలు ఉంటాయి వాటిని సైతం బేకరతుచేస్తూ సొధ ఆఫ్ లోడింగ్ కంపెనీనీ సదరు కాంట్రాక్టర్ నడుపుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు,సొధ ఆఫ్ లోడింగ్ కంపెనీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి ఆసుపత్రి నుండి మెడికల్ ఫీట్ సర్టిఫికెట్,మరియు సింగరేణి వీటిసి నందు శిక్షణపొంది అర్హతకలిగిన సర్టిఫికెట్ పొంది క్వారీ లో విధులు నిర్వహించాల్సింటుంది అవి ఏమి లేకుండా రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యంగా సొధ ఆఫ్ లోడింగ్ కంపెనీ నడిపిస్తుంది అని అన్నారు,అదేవిధంగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు అచ్చయ్య కి క్వారీ లో విధులు నిర్వహించడానికి ఎలాంటి అర్హత కలిగిన సర్టిఫికెట్స్ లేవని అందుకే ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని మండిపడ్డారు,ఇప్పటికైనా డిజిఎంఎస్ స్థాయి అధికారి జరిగిన ప్రమాదంపై అలాగే కార్మిక చట్టాలకు తూట్లుపొడుస్తున్న ఇలాంటి సొధ ఆఫ్ లోడింగ్ కంపెనీ పై ఒకసారి విచారణ జరిపి చర్యలు తీసుకోనీ కార్మికుల ప్రాణాలను కాపాడాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి డిమాండ్ చేశారు.

# కొత్తగూడెంలో జరిగే " మెగా జాబ్ మేళా"ను సద్వినియోగపరచుకోవాలి



రుద్రంపూర్, నవంబర్ 13 ప్రభాతవార్త: ఆదివారం కొత్తగూడెం లో జరిగే "మెగా జాబ్ మేళా" కార్యక్రమము కొత్తగూడెం క్లబ్, ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు జరుగనుంది. ఈ జాబ్ మేళా కార్యక్రమము తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సీఎండి ఎన్.బలరాం, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు సూచన మేరకు ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ రిప్రెసెంటేషన్ ద్వారా కొత్తగూడెం ఏరియా సింగరేణి వారి సహకారంతో జరుగుతుంది. ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కావున కొత్తగూడెం పరిసర ప్రాంత గ్రామాలలో నివాసం ఉంటున్నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై వారి జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకొని రావాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ప్రకటనలో భాగంగా తెలిపారు.

# 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**



కొత్తగూడెం, నవంబర్ 13 ప్రభాతవార్త: సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొననున్నాయని, మూడువేలకుపైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా విడుదలైన క్యూయర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిబిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# స్విమింగ్‌లో కొత్తగూడెం విద్యార్థుల ప్రతిభ...

కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త:




69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర పోటీలు హైదరాబాద్ జియాన్ స్విమ్మింగ్ పూల్ లో గురువారం జరిగాయి. ఈ పోటీల్లో అండర్ 17 విభాగంలో కొత్తగూడెంకు చెందిన నవభారత్ స్కూల్ విద్యార్థి బండారు శ్రీ నాగ చైతన్య, కొత్తగూడెం కు చెందిన ఖమ్మం న్యూ విజన్ జూనియర్ కాలేజీ విద్యార్థి కొట్టె సాయి శ్రీ వాత్సవ్ లు అత్యంత ప్రతిభ కనబరిచారు. శ్రీ నాగచైతన్య 100 మీటర్ల బటర్ఫ్లై, 200 మీటర్ల ఇండివిడ్యువల్ మెడ్లే విభాగాల్లో కాంస్య పతకాలు సాధించగా, కొట్టె సాయి శ్రీ వాత్సవ్ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. వీరిని స్విమ్మింగ్ కోచ్ లు హనుమంత రాజు, శామ్యూల్, సామంత్, రాంబాబు, సంధ్య లు ప్రత్యేకంగా అభినందించారు.

# ఎన్నికల హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

**- టిడిపి వైరా నియోజకవర్గ నేత ఆరెం రామయ్య..**

**- ఏన్కూరు మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి**



జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 13: గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ఆరెం రామయ్య, ఏనుకూరు మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి దంపతులు ఆరోపించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో పాటు, ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా రైతులు సాగుచేసిన పత్తి, మిర్చి, వరి, బొప్పాయి, కూరగాయలు వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. దీని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సర్వే చేసి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చేతికొచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించకపోవడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అంతేగాక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్ల అవుతున్నా ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు దృష్టి సారించకపోవడం బాధాకరమని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు, రాజీవ్ యువ వికాసం, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు, వృద్ధులు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పెన్షన్ల పెంచుతామని ఇచ్చిన హామీలు నేటి వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం, నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్మెంట్, విద్యా జ్యోతి వంటి పథకాల అమలు ఊసే లేదని అన్నారు. ప్రధాన రహదారులు, గ్రామాల్లో రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంతో పాటు, రహదారుల మరమ్మత్తులు, రైతాంగాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన కొత్వాల

**పాల్వంచ టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి నారాయణపురం గ్రామంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్, సామా



వెంకటరెడ్డి, డిష్ నాగేశ్వరరావు, అజ్మీర జగదీష్, బావ్ సింగ్, చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రషీద్‌కు ఘన సన్మానం

**పాల్వంచ టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త:** ఇబ్ నే అబ్బాస్ సామాజిక సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇబ్ నే అబ్బాస్ కమిటీ ఆధ్వర్యంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ రషీద్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఇబ్ నే అబ్బాస్ కమిటీ బాధ్యులు ఆసిఫ్ మాట్లాడుతూ కరోనా విపత్కర సమయం నుండి నేటి వరకు తమ సంస్థ చేస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలకు సయ్యద్ రషీద్ తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. అనంతరం రషీద్ మాట్లాడుతూ... నీతి నిజాయితీ ధర్మం ధైర్యం ఎల్లప్పుడూ గెలుస్తుందని అన్నారు. పేదలు, వెనుకబడిన వారికి చేయూతను అందించడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అర్షద్, షేక్ అంజద్, అబ్దుల్ రహీం, ఎండి సద్దాం, సోహల్, అజ్మత్, ఉబ్బెన శ్రీను, అరివెల్లి పెద్దిబాబు, జిల్లేపల్లి స్టాలిన్, షేక్ ఇమ్రాన్, షేక్ ఇబ్రహీం, రాఘవులు పాల్గొన్నారు.



# రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణం చేయాలి...

**పాల్వంచ రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే ను దూదియా తండా గ్రామపంచాయతీలో ప్రధానంగా హరియా తండా నుండి దూదియ తండా సూర్య తండా మునియా తండా రోడ్డు 8 పిట్ ఉన్నది దాని 12 ఫిట్ వెడల్పు పెంచాలని నూతనంగా డ్రైనేజ్ నిర్మాణం చేయాలని గ్రామపంచాయతీలో సమస్యల గురించి వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.




# గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్ పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి


**- సిఆర్‌టిలను డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులర్‌జ్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలి**

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**

**ఆళ్లపల్లి 13 నవంబర్ ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమ శాఖలోని ఉపాధ్యాయుల పిఈటిల పోస్టులను అప్గ్రేడ్ చేయాలని సీఆర్టి లను డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులర్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలని టిపిటీఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోతెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల అనంతోగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సి ఆర్ టి లు మరియు డైలీవేజ్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఫ్లెక్సీ కరపత్రాల కార్డులను చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలపడం జరిగిందని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ యజమాన్యంలో పండిట్ పిఈటి పోస్టులు లేవని అన్ని యజమాన్యాలలోనూ పండిట్ పోస్టులను స్కూలు అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మాత్రమే పండిట్ పిఈటి పోస్టులు కొనసాగుతున్నాయని వెంటనే వాటిని అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలోని పనిచేస్తున్న సీఆర్టీలు వెట్టిచాకిరికి గురవుతూ వారి జీవితాన్ని గిరిజన సంక్షేమ శాఖలలో అంకితం చేసి పనిచేస్తున్నారని వారి సర్వీసును వెంటనే రెగ్యులర్ మినిమం టైం స్కేలు ఇవ్వాలని 30 సంవత్సరాలుగా డైలీ వేజెస్ వర్కర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ వారి యొక్క వేతనాన్ని ప్రభుత్వం తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని అటువంటి ప్రయత్నాలను నిర్మించుకోవాలని వారి సర్వీసులు కూడా రెగ్యులర్ చేసి వారికి కూడా మినిమం టైం స్కేల్ ఇవ్వాలని వారన్నారు. విద్యాశాఖలో ఏ విధంగా అయితే బదిలీలు ఉంటున్నాయో గిరిజన సంక్షేమ శాఖలో కూడా అదే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అన్ని వసతగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా ఏర్పాటుచేసి పదో తరగతి వరకు ఉన్నతకరించాలని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా సెక్షన్ల ఆధారంగా పోస్టులను మంజూరు చేయాలని అన్ని ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని 317 జీవో ఆపిల్స్ అన్నిటిని పరిశీలించి పరిష్కరించి వారికి న్యాయం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యూఓ ఏటిడీఓ. డిటిడిఓ. డీడీలుగా ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకాడమిక్ విధానం అమలు చేయాలని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలకు ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని అన్ని ఆశ్రమ పాఠశాలకు ప్రత్యేక హాస్టల్ లో వెల్ఫేర్ అధికారి పోస్టులను మంజూరు చేయాలని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వలె అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని ఉద్యోగం చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు డైలీవేజ్ వర్కర్లకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డైట్ బిల్లులు ప్రతినెలా విడుదల చేయాలని గురుకులాల మాదిరిగానే తక్షణ అవసరాలకు ఖర్చు చేసుకొనుటకు కొంత పండ్ నాన్ బోర్డర్స్ విద్యార్థులకు యూనిఫామ్స్ నోటు పుస్తకాలు ఇవ్వాలని అన్ని ఆశ్రమ పాఠశాలలకు వర్క్ లోడ్ ప్రకారం క్లాస్ ఫోర్త్ ఉద్యోగాలను మంజూరు చేయాలని ప్రత్యేక టీఆర్టినీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బానోత్ బోజ్య ప్రధానోపాధ్యాయులు చీమల భద్రమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొమరం వసంతరావు లక్ష్మయ్య, బాలకృష్ణ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.




# తహసిల్దార్ ట్రైనింగ్ లో భాగంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ

**- పలు అంశాలపై వివరించిన తాసిల్దార్ దార ప్రసాద్**

**పాల్వంచ టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ తహసిల్దార్ కార్యాలయం కు విచ్చేసిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ను పాల్వంచ తాసిల్దార్ దారా ప్రసాద్ గౌరవంగా పూల బొకేతో ఆహ్వానించారు. అనంతరం సౌరబ్ శర్మ మాట్లాడుతూ.. తాసిల్దార్ ట్రైనింగ్‌లో భాగంగా తాను ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయంకు వచ్చి పలు అంశాలపై అడిగి తెలుసుకుంటాను. మీ విధులకు ఎటువంటి ఆటంకం కలగకుండా నా ట్రైనింగ్‌ను పూర్తి చేసుకుంటాను అన్నారు. సౌరబ్ శర్మ ఐఏఎస్‌కు వోల్టా, అసైన్మెంట్ ల్యాండ్, ఎంకరోచ్మెంట్, ఎల్‌టిఆర్ చట్టంపై క్షుణ్ణంగా వివరించే సమయంలో ఎక్స్ఛేంజ్ ఆఫీస్ నుండి బైండ్ ఓవర్ కేస్ రవ్వడం ట్రైని కలెక్టర్‌కు నేరుగా అనుభవం అయిందని తాసిల్దార్ ప్రసాద్ తెలిపారు.



# పత్తి రైతులను మోసం చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

**ములకలపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త :** పత్తి రైతులను మోసం చేస్తూ, తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న దళారి వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ భగవాన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ, మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న దళారులు, అకాల వర్షాల కారణంగా పత్తి తడిసిందనే సాకుతో రైతుల వద్ద నుంచి పత్తిని అతి తక్కువగా రూ. 3,000కే కొనుగోలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలల్లో పెట్టుబడి పెట్టి పంట పండించిన రైతులు, గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆత్మహత్యలే శరణ్యమనే బాధాకరమైన పరిస్థితికి చేరుకున్నారని తెలిపారు. సీసీఐ (దిది।) ధర ప్రకారమే రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలి పత్తి రైతులను మోసం చేస్తున్న దళారి వ్యాపారులపై అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. అమాయక ఆదివాసి, గిరిజన పేద రైతులను మోసం చేసే దళారులను, వడ్డీ వ్యాపారులను సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, బైరు ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు, తేజావత్ జగ్గు, వర్షా కన్నయ్య, బొడ్డు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# జమలాపురంలో ఘనంగా గౌడ సంఘం వన సమారాధన

**ఎర్రుపాలెం, నవంబర్ 13 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం వాసిరెడ్డి దుర్గాప్రసాద్ మామిడి తోటలో వన సమారాధన (వనభోజనాలు) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జమలాపురం గౌడ సంఘం ప్రతినిధి పండ్ల మధు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో వన సమారాధన కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పొంగళ్ళు చేసి నివేదన సమర్పించారు. గౌడ సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొని ఆటలు పాటలతో



ఉల్లాసంగా గడిపారు. చిన్నారులకు క్విజ్, వ్యక్తిత్వ , పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం జమలాపురం గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా పీట నరసింహారావు ఉపాధ్యక్షులుగా పోతురాజు శ్రీనివాసరావు సెక్రటరీగా బెజవాడ మహేష్, సభ్యులుగా మరీదు తిరుపతిరావు పోతురాజు నాగేశ్వరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమలాపురం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు జరుపుకోవడం ఆనందంగా ఉందని వచ్చే సంవత్సరం మండల స్థాయిలో అన్ని గ్రామాలలోని గౌడ సంఘ సభ్యులను కలుపుకొని ఈ వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనునట్లు తెలిపారు. గ్రామంలోని గౌడ సంఘ పెద్దలను, సభ్యులను ఈ సందర్భంగా మండల గౌడ సంఘ సభ్యులు పంబి సాంబశివరావు, కుక్కల మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజమలాపురం గ్రామం గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విజయవంతమైన జిల్లాస్థాయి క్రీడా పోటీలు

**- విద్యార్థుల్లో క్రీడా ప్రతిభ ప్రదర్శనకు వేదికగా నిలిచిన పోటీలు**

**- విజేతలుగా ఖమ్మం సౌత్, ఖమ్మం రూరల్**





**మధిర నవంబర్ 13 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మధిరలో రెండు రోజులు పాటు నిర్వహించిన వాలీబాల్ జిల్లాస్థాయి పోటీలు విజయవంతమయ్యాయి. అండర్ 14 అండర్ 17 విభాగాల్లో బాలబాలికలకు ఈ పోటీలను నిర్వహించారు. జిల్లాలోని 22 మండలాల నుండి విద్యార్థిని విద్యార్థుల జట్లు ఈ పోటీలలో పాల్గొన్నారు. రెండవ రోజు గురువారం అండర్ 17 విభాగంలో నిర్వహించిన పోటీలను తాసిల్దార్ రాంబాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు ప్రారంభించారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులను జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ నాగేందర్ రెడ్డి సిఐ రామ్మూర్తి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఉత్సాహ భరితమైన వాతావరణం లో కొనసాగిన పోటీలు క్రీడాకారుల క్రీడా కౌశల్యంతో ఆద్యంతం ఆసక్తికరంగా రసవత్తరంగా కొనసాగాయి. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవం లో తాసిల్దార్ రాంబాబు, హై కేర్ ఆస్పత్రి అధినేతలు డాక్టర్ నవీన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సత్యంబాబు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి యాస రామారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై చిన్ని ఫిజికల్ డైరెక్టర్లు పీఈటీలు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక దృష్టిసారించిందని అన్నారు. తెలంగాణ రైసింగ్ లో భాగంగా అన్ని విభాగాల్లో మానవ వనరులను భవిష్య దేశ ప్రయోజనాల కోసం సద్వినియోగపడేలా కృషి చేస్తున్నదని అన్నారు. దీనిలో భాగంగానే క్రీడల పట్ల కూడా ప్రత్యేక అకాడమీలను అకాడమీలను ఏర్పాటు చేసి చేసి క్రీడాకారులకు శిక్షణతో పాటు జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహాన్ని అందించనున్నదన్నారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలను సుదీర్ఘకాలం తర్వాత నిర్వహించుకోవడం గర్వకారణం అన్నారు. విద్యార్థులు విద్యార్థులు విద్యతో పాటు క్రీడాంశాల్లో కూడా తమ ప్రతిభ కనబరచాలని ఇది వారి మేధస్సును శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాలను కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. గెలుపొందిన విద్యార్థులతో పాటు ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థి నిత్యం ఆటలలో మెరుగైన ప్రతిభ కోసం శిక్షణ పొందాలని సూచించారు. రెండు రోజులపాటు జరిగిన పోటీలలో సుమారు వెయ్యికి పైగా విద్యార్థిని విద్యార్థులు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజేతలు వీరే :** అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి ఖమ్మం (ఉత్తరం) ద్వితీయ బహుమతి ఖమ్మం (దక్షి ణం) మూడో బహుమతి ఏనుకూరు దక్కించుకున్నాయి. బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ఖమ్మం (దక్షి ణం) ద్వితీయ బహుమతి ముదిగొండ తృతీయ బహుమతి ఎర్రుపాలెం. గెలుచుకున్నాయి.

**అండర్ 17 విభాగంలో** బాలుర విభాగంలో ఖమ్మం (సౌత్) మండలం ప్రథమ బహుమతి, వేంసూర్ మండలం ద్వితీయ బహుమతి, పెనుబల్లి మండలం తృతీయ బహుమతిని గెలుచుకున్నాయి. బాలికల విభాగంలో ఖమ్మం రూరల్ మండలం ప్రథమ బహుమతి, కల్లూరు మండలం ద్వితీయ బహుమతి, ఖమ్మం సౌత్ మండలం తృతీయ బహుమతిని సాధించాయి. రెండు రోజులపాటు క్రీడాకారులకు వ్యాయామ ఉపాధ్యాయులకు భోజన ఏర్పాట్లను పాటిబండ్ల సత్యంబాబు, వి ఎస్ సెంట్రల్ లక్షీ ్మ మెడికల్స్ యాజమాన్యం అందించింది. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు విజేతలకు అతిథుల చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో గేమ్స్ జాయింట్ సెక్రెటరీ ఆదర్శ్ కుమార్, వీర రాఘవయ్య, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి, జి. శ్యాంబాబు, పవన్, ఫిజికల్ డైరెక్టర్స్ మారాబత్తుల జమలయ్య, లాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, వేణుగోపాల్, మాధవరావు, నరసింహారావు, సునీల్, అపర్ణ, జి. సత్యనారాయణరెడ్డి, ఎం. నాగేశ్వరరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జక సంఘం నాయకులు మల్లెల అమరయ్య మృతి

**మధిర నవంబర్ 13 ప్రభాతవార్త :**

మధిర పట్టణం సాయిబాబా గుడి ప్రాంతంలో నివాసం ఉంటున్న రజక సంఘం నాయకులు మల్లెల అమరయ్య (75) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. అమరయ్య మృతితో బంధు మిత్రులలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మధిర మాజీ సర్పంచ్ వాసంశెట్టి లక్షి ్మప్రియ, సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వాసంశెట్టి కోటేశ్వరరావు, మర్లపాడు సొసైటీ చైర్మన్ కటికల



సీతారామిరెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**- మానవతా దృక్పథంతో వ్యవహరించాలి: జిల్లా అధ్యక్షులు**

**బోనకల్, ప్రభాతవార్త :** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర




శాఖ పిలుపు మేరకు, ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (లీళిది) ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు మోసుకొస్తున్న ఆటో బోల్తా పడి విద్యార్థులు గాయపడిన ఘటనలో బాధ్యులుగా చూపిస్తూ, సమగ్ర శిక్ష ఉద్యోగులైన ఎంఐఎస్ కోఆర్డినేటర్ జి. స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ శివలింగం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ డి. రాములు యాదవ్ లను టర్మినేట్ చేయాలన్న ఉత్తర్వులు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జారీ చేయడం చాలా బాధాకరం మరియు అన్యాయం అని అన్నారు. గత దశాబ్ద కాలంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తక్కువ వేతనాలతోనూ, విధుల్లో నిబద్ధతతోనూ వ్యవహరిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఇటువంటి అనూహ్య ఘటనను కారణంగా చూపి, నిర్దోషులను బాధ్యులుగా చూపడం ఉద్యోగుల్లో తీవ్ర నిరుత్సాహం, భయాందోళన మరియు ఉద్యోగ భద్రతపై సందేహం కలిగించే పరిస్థితిని సృష్టించింది. అందువల్ల ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, ఈ తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తోంది. ఈ నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి. మల్లికార్జున్, కార్యదర్శి మీరా పాల్గొన్నారు...

# ర్యాలీలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు వితరణ...

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త:**

చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం ఖిఖి కార్యక్రమంలో భాగంగా జరిగే ర్యాలీలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులకు 3000 బిస్కెట్ ప్యాకెట్లు, ఐదువేల వాటర్ బాటిల్స్ను వితరణ చేసారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం, కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ , చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, జూలూరుపాడు సిఐ శ్రీలక్షి ్మ, జూలూరుపాడు చంద్రగొండ ఎస్సైలు ,లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సీనియర్ సభ్యులు కోనేరు ట్రస్ట్ చైర్మన్ కోనేరు పూర్ణచందర్రావులయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, షేక్ దస్తగిరి, ప్రవీణ్, సతీష్, సైమన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ ఆత్మ గౌరవంగా బతికేలా చేయడమే మా ప్రభుత్వ ధ్యేయం

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- ప్రతి రూపాయిను ప్రజల సంక్షేమం కోసమే ఉపయోగిస్తున్నాం**

**- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేసుకుంటూ పోతాం,**

**- ప్రతి పైసా కు జవాబిదారిగా ఉంటాం, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం**

**- మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం**

**- రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం,**

**- ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను**

ప్రభాతవార్త ముదిగొండ:

ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వాన్ని ప్రజలకే అంకితం చేసాం, ప్రజలకే జవాబుదారీగా ఉంటాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ముదిగొండ మండలంలో కాకతీయ నాటి శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు తాము లేకపోతే కరెంటు ఏ ఉండదని రాష్ట్రం అంధకారమవుతుందని అన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎంత విద్యుత్తు డిమాండ్ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా కరెంటు సరఫరా చేసే వ్యవస్థను నెలకొల్పాం, ఈఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి చేసింది రైతులకు ఉచితంగా ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని అన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంత త్వరితగతిన ఇల్లు నిర్మించుకుంటే అంత వేగంగా బిల్లులు మంజూరు చేసుకుంటూ పోతాం అన్నారు. ఎన్నికలకు ముందు తాను చేపట్టిన పీపుల్స్ పాదయాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని కలిసి మాట్లాడినట్టు తెలిపారు. ఇల్లు లేని పేదలు 10 సంవత్సరాల పాటు టిఆర్ఎస్ పాలనలో ఎదురుచూసి కళ్ళు కాయలు కాసి అలసిపోయామని ప్రజలు తన చేయి పట్టుకొని తెలిపిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఆనాడే పాదయాత్ర సందర్భంగా తన చేయి పట్టుకొని ముదిగొండ మండలంలో ఆవేదన వ్యక్తం చేసిన ప్రియాంక అనే ఆడబిడ్డకు తాను హామీ ఇచ్చాను, నీ ఒక్కదానికే కాదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షలతో ఇల్లు నిర్మిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని వాళ్ళందరికీ ఇల్లు నిర్మిస్తున్నాం, ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాట మేరకు ముదిగొండ మండలానికి చెందిన ప్రియాంకకు ఇల్లు కేటాయించామని తెలిపారు. ఒకటి కాదు రెండు కాదు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈరోజు తాను వచ్చే క్రమంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని కలిసి వారితో ఆనందాన్ని పంచుకున్న విషయాన్ని వివరించారు. ఈ ప్రభుత్వంప్రతి పైసా ప్రజల అవసరాలకు ఖర్చు పెడుతుంది, ఎట్టి పరిస్థితుల్లో దోపిడీకి గురి కానివ్వం, ప్రజల సొమ్ము దోపిడికి గురైతే అత్యంత ప్రమాదకరం అన్నారు. మన బిడ్డల భవిష్యత్తు మన భవిష్యత్తు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం అన్నారు. మన బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా అధికారంలోకి రాగానే బహిరంగ మార్కెట్లో పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచేందుకు కమిటీ వేసి 20 డైట్, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో చదువుకునే ప్రతి బిడ్డ ప్రపంచంతో పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున నిర్మిస్తున్నాం అన్నారు. 2500 కోట్ల పెట్టుబడితో 25 ఎకరాల్లో ప్రతి పాఠశాల నిర్మాణం జరుగుతుంది అన్నారు. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలం లక్ష్మీ మ్రపురంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి అన్నారు. మహిళలంతా ఆత్మగౌరవంతో బతకాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఇందిరా మహిళా క్రాంతి పథకాన్ని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పూర్తిగా ఎత్తివేశారు కానీ మహిళల సంక్షేమమే లక్ష యంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఒక కుటుంబాన్ని నిటారుగా నిలబెట్టే శక్తి మహిళకే ఉంది వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష యం అన్నారు. మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులు ఉన్న ఇందిరా మహిళ డైరీ దేశానికి తలమానికంగా ఉండబోతోందనీ డిప్యూటీ సీఎం వివరించారు. నియోజకవర్గంలోని ఒక్కొక్క మహిళకు రెండు గేదలు పంపిణీ చేసి దేశంలోనే ప్రతిష్టాత్మక డెయిరీనీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దశలవారీగా గేదెల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. దేశం అంతా మధిర నియోజకవర్గానికి రావాలి ఇక్కడ మహిళలు నిర్వహించే డెయిరీ నీ సందర్శించాలి అన్నారు. రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, లక్షలాది సంఖ్యలో ప్రైవేటు ఉద్యోగాల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహిస్తోందనీ డిప్యూటీ సీఎం తెలిపారు.






ప్రత్యేక రాష్ట్రం వస్తే ఆత్మగౌరవం, ఉద్యోగం, ఉపాధి లభిస్తుందని అందరం ఆశించాం, ఉద్యమించాం అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను మన్నించి పార్లమెంట్లో బలం లేకపోయినా యూపీఐ చైర్మన్ సోనియా గాంధీ ఇతర పార్టీలతో మాట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించారు అని డిప్యూటీ సీఎం వివరించారు. టిఆర్ఎస్ పాలకులు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రూప్ వన్, టు పరీక్షను నిర్వహించలేకపోయారు అని ఎద్దేవా చేశారు. పంటలు పండించి రైతులు, కూలి చేసి భూమి లేని వారు, వెల్డింగ్ పనులు చేసుకున్న వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం చెమటోడ్చి హైదరాబాదులో కోచింగ్ సెంటర్లకు పంపితే ఆ పది సంవత్సరాలు కాలంలో గ్రూప్ 1, గ్రూప్ 2 నిర్వహించలేకపోయారు అన్నారు. ఫలితంగా పోటీ పరీక్షలకు సిద్ధమైన యువత వయసు కూడా అయిపోయి పోగు చేసి పిల్లల కోసం పంపించిన తల్లిదండ్రులు ఆవేదనతో మిగిలిపోయారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించడమే కాదు ఎన్ని అడ్డంకులు ఎదురైనా నియామక పత్రాలు సైతం అందించాము అన్నారు. గ్రూప్ 2 నియామకాలు జరిపి పత్రాలు సైతం అందించాము అని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు, రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయలేకపోయారు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. గుడి, బడి, మార్కెట్ కు మహిళలు ఎక్కడికి వెళ్లినా రూపాయ ప్రయాణం ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఈ సన్న బియ్యం బహిరంగ మార్కెట్లో కిలో 55 రూపాయలు పలుకుతుంది అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఆరు కిలోలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ఈ ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. ఎక్కడ ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను, మధిర నియోజకవర్గ ప్రజలు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువస్తాను అన్నారు. మధిర ప్రజల ఇంటి బిడ్డగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, ముదిగొండ మేడేపల్లి సొసైటీ అధ్యక్షులు తుపాకుల యల్లగొండ స్వామి, సామినేని వెంకటయ్య, బుల్లెట్ బాబు, మల్లెల అజయ్, మట్ట రవీందర్ రెడ్డి, రాఘవ, ధర్మానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సోలార్ విద్యుత్ విస్తరణకు చర్యలు వేగవంతం చేయాలి

**- టీజీ రెడ్‌కో చైర్మన్ ఎ.శరత్**

కొత్తగూడెం, నవంబర్ 13 ప్రభాతవార్త:



జిల్లాలో సోలార్ విద్యుత్ విస్తరణకు చర్యలు వేగవంతం చేయాలి అని టీజీ రెడ్కో చైర్మన్ ఎ. శరత్ అన్నారు. ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం, తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి శక్తి అభివృద్ధి సంస్థ (టీజీఆర్ఈడిసిఓ) చైర్మన్ ఎ. శరత్, ఐఏఎస్ (రిటైర్డ్) ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన, సౌర శక్తి వినియోగంపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగ విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వ్యవసాయ పంపులు మొదలైన చోట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. చైర్మన్ ఎ. శరత్ మాట్లాడుతూ... పీఎం కుసుమ్ పథకం కింద అమలవుతున్న సౌర విద్యుత్ ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. సౌర శక్తి వినియోగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయాలు మెరుగుపడతాయని, రైతులు శాశ్వతంగా లబ్ధి పొందుతారని తెలిపారు. ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం కింద బోర్లు వేయడానికి తగిన ప్రదేశాలను శాస్త్రీయ పద్ధతిలో గుర్తించాలని ఆదేశించారు. భూగర్భ జలాల లభ్యత, భూసర్వే నివేదికలు, రైతుల సాగు అవసరాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంకేతిక నిపుణుల సూచనలతో బోర్లు వేయాలని ఆయన సూచించారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సుజాతనగర్ మండలం లక్ష్మీ మ్రదేవిపల్లి మరియు మణుగూరు మండలం ఉడతనేని గుంపులో స్థలాలు కేటాయించబడ్డాయని, వీటి స్థాపనకు అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ సోలార్ గ్రామాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష యంతో 80 గ్రామాలను గుర్తించారని, అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గండుగుల పల్లి గ్రామాన్ని ఆదర్శ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రామంలో అన్ని ఇళ్లకు సోలార్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా, ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఎ. శరత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా ప్రభుత్వ భవనాల విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాక, అవి పర్యావరణానికి అనుకూల నమూనాలుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో, పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని చైర్మన్ ఎ. శరత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యుత్ శాఖ అధికారి మహేందర్, టి జి ఆర్ జి డి సి ఓ జిల్లా మేనేజర్ రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలి..

**లక్ష్మీ మ్రదేవిపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, కేటీపిఎస్ యాజమాన్యం సహకారంతో సిస్సార్ నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లక్ష్మీ మ్ర దేవిపల్లి మండలం దుదియా తండా గ్రామపంచాయతీలో రోడ్ల సమస్య , డ్రైనేజ్ సమస్య కమ్యూనిటీ హాల్ హాస్పిటల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ సోలార్ వీధిలైట్లు కే టీ పి ఎస్ యాజమాన్యం తో మాట్లాడి మా ప్రభావిత ప్రాంతానికి సరైన సదుపాయం కల్పియాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



# త్రివేణిలో కన్నుల విందుగా వార్షిక క్రీడా సంబరం

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 13, ప్రభాతవార్త:**



బాలల దినోత్సవ సందర్భంగా ఖమ్మం త్రివేణి ప్రైమరీలో వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమం ప్రారంభంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ విద్యార్థులను మరియు అతిథులను అలరించింది. ఈ క్రీడా ఉత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఖమ్మం నగరంలోని గురుదత్త నేత్రాలయ కు చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం నందనందన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి అత్యంత తోడ్పాటును అందిస్తాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ , సందీప్ సిబ్బంది పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.




## అవగాహనతో మధుమేహాన్ని నివారించవచ్చు

**- డా. డి.రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**

**ఖమ్మం వైద్య విభాగం, నవంబర్ 13(ప్రభాతవార్త):**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావుఖి నేడు ప్రపంచ మధుమేహ దినం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. బి. చందు నాయక్, డా. బిందు శ్రీ లతో సమావేశమై ప్రజలకు మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి పలు సూచనలు చేశారు.మధుమేహంపై అవగాహన పెంచడం, సమస్యలను నివారించడం, రోగులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా ఖిప్రపంచ మధుమేహ దినం నిర్వహించడం జరుగుతున్నదని, రోజురోజుకు మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండటం వల్ల సరైన రోగ నిర్ధారణ, చికిత్స యొక్క ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని, ముఖ్యంగా ఉద్యోగులలో మధుమేహం పై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.మధుమేహం బారిన పడ్డ ఉద్యోగులకు అవగాహన కల్పించడం వల్ల ఉత్పాదకత మరియు వివక్షను తగ్గించడంపై దృష్టి పెట్టడం వల్ల సానుకూలమైన మార్పులు సంభవిస్తాయని, ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్), ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ ( ఐ డి ఎఫ్ ) వంటి సంస్థలు తెలియజేస్తున్నాయని,ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్లకు పైగా ప్రజలు మధుమేహంతో జీవిస్తున్నారని, అభివృద్ధి చెందుతున్న దేశాలలోచాలా మందికి మధుమేహం గురించి సరైన అవగాహన లేదని, మధుమేహంతో జీవించేవారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మరియు నివారణ చర్యలపై దృష్టి పెట్టడానికి విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో 77,173 హైపర్ టెన్షన్ ( హెచ్ టి ఎన్) వ్యాధిగ్రస్థులకు గాను 50952 వ్యాధిగ్రస్థులకు, 55485 మధుమేహం వ్యాధిగ్రస్థులకు గాను 35598 పేషంట్లకు వైద్యఆరోగ్యశాఖ ద్వారా నాణ్యమైన మందులను ఉచితంగా అందించడం జరిగిందని, నిరంతరం వారిని పర్యవేక్షణ చేస్తున్నామని , జిల్లాలో ప్రపంచ మధుమేహ దినం ను శనివారం ఐ.డి.ఓ.సి. కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ప్రజలకు, హైపర్ టెన్షన్, మధుమేహవ్యాధిగ్ర స్తులకు సందేశాన్ని అందిస్తారని, కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యాధికారులు, మెడికల్, పారా మెడికల్ సిబ్బంది,యువకులు, హజరు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు కోరారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్‌కు మల్లెమడుగు విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం అర్బన్, నవంబర్ 13(ప్రభాతవార్త):**



రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఖమ్మం అర్బన్ మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక అయ్యారు.బుధవారం వివి పాలెం సిడర్ వ్యాలి స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ జి ఎఫ్ సీనియర్ అండర్ 17 ఫుట్బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో మల్లెమడుగు విద్యార్థులు కే అనిత. ఏ. వెన్నెల జి. శ్రీవాణి లు ఎంపికయ్యారు.నల్లగొండలో ఈ నెల 14నుండి16 వరకు జరుగు ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి సీనియర్ అండర్ 17 ఇయర్స్ బాలికల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సాంబమూర్తి పిడి బియ్యని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అనిత శ్రీవాణి గత సంవత్సరంలో రాష్ట్ర ఫుట్బాల్ ఛాంపియన్షిప్ ఎంపికై ఆడారని అందులో అనితకు సీఎం కప్ లో గోల్డ్ మెడల్ , రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్లో సిల్వర్ మెడల్, రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో బ్రాంజ్ మెడల్ సాధించిందని వారు ముగ్గురు చదువులో టాపర్స్ గా ఉన్నారని తెలియజేశరు. రాష్ట్రస్థాయి ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి , జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఆదర్శ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .సాంబమూర్తి, ఇంచార్జ్ కృష్ణవేణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు 59, 60వ డివిజన్ల కార్పొరేటర్స్ నిరంజన్ లలితా రాణి గ్రామ పెద్దలు కృష్ణ, బోజర్ల సూర్యం, కృష్ణమూర్తి, జానీమియా, తాటికొండ శ్రీనివాస్ తిరుపతిరావు, వైకుంఠ చారి, బట్ట పోతుల సతీష్, సైదులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## యస్‌బిఐటికు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 13, ప్రభాతవార్త:**



ఐ.టి.సి అకాడమీ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బ్రిడ్జ్ కార్యక్రమంలో 2025 వ వార్షిక సంవత్సరానికి గాను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డ్ అందుకుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు . గురువారం హైదరాబాద్ లో నిర్వహించిన బ్రిడ్జ్ 2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐ.టీ. శాఖ మంత్రి పళనివేల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం మూడు కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా, తమ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఉన్నత విద్యా ప్రమాణాలలో విప్లవాత్మక మార్పులు రూపొందించినందుకు గాను ఈ అవార్డుకు కళాశాల ఎంపికైనట్లు తెలిపారు.డిజిటల్ విద్యను అందించడం, దిగ్గజ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఇన్నోవేషన్ సెల్ ఏర్పాటు చేయడం, రీసెర్చ్ కు పెద్ద పీట వేయడం వంటి విప్లవాత్మక మార్పులు అందించడం ద్వారా తమ కళాశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపును సాధించిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఐ.సి.టి. అకాడమీ సహకారంతో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక రంగాలలో శిక్షణను ఇప్పించుటలో, అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు సాధించడం ద్వారా కళాశాల ఈ అవార్డును అందుకున్నదని కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చైతన్య అభిప్రాయపడ్డారు. ఈ సంవత్సరం ఐ.బి.యమ్. అవార్డుతో పాటు ఐ.సి.టి. అవార్డు దక్కించుకోవడం ఎంతో గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. తమ కళాశాలకు ఈ గుర్తింపును అందించడానికి సహకరించిన ఐ.టి.సి. అకాడమీ స్టేట్ హెడ్ బి. గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ,ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అందమైన మొహంపై మోహంతో మాత్రమే కాదు....మధుమేహంతో కూడా జహ జీవనం చేయడం అలవాటు చేసుకోవాలి

**- సీనియర్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ డయాబెటాలజీస్ట్ డాక్టర్ ఏ వి గిరిసింహారావు**

**- నేడు ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం**

**ఖమ్మం వైద్య విభాగం నవంబర్ 13 (ప్రభాతవార్త):**



ప్రస్తుత సమాజంలో ఏ హోటల్లో చూసిన షుగర్ లేకుండా ఒక టీ అని ఆర్డర్ చేసేవాళ్లు ఇంటికి వచ్చిన నలుగురు అతిధి లో ఒకరైన తన ప్లేటులోని స్వీట్లను మరొకరి ప్లేట్లలోకి మార్చేవారు. ఈమధ్య కాలంలో ఈ సన్నివేశాన్ని మనమంతా ఎక్కువగా చూస్తూనే ఉన్నాం. దానికి కారణం మధుమేహం,షుగర్ చక్కర వ్యాధిగా పిలవబడే డయాబెటిస్. శరీరం లో ఇన్సులిన్ అనే హార్మోన్ పని చేయకపోవడం వలన రక్తంలో చక్కెర ( గ్లూకోజ్ ) స్థాయి పెరగడమే మధుమేహం.నిర్ధారణ పరీక్షలలో పరిగడుపున 126 మిల్లి గ్రాములు, భోజన అనంతరం 140 మిల్లి గ్రాముల కంటే ఎక్కువగా రక్తంలో చక్కెర శాతం ఉంటే మధుమేహం ఉన్నట్లుగా నిర్ధారించబడుతుంది అని సీనియర్ డయాబెటలాజిస్ట్ డాక్టర్ ఏవి నరసింహారావు తెలిపారు. నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా వార్తాపత్రికతో మాట్లాడుతూ..

**ప్ర :మధుమేహ తీవ్రత, వ్యాధికి కారణాలు?**

**డాక్టర్ :** షుగర్ వ్యాధి నిర్ధారించిన ప్రతి రోగి తో పాటు మరో ఇద్దరికి కూడా తమకు తెలియకుండానే అదే జబ్బుతో నిత్యం సహజీవనం చేస్తున్నారు.మన దేశంలో సగటు మధ్యతరగతి జీతంలో దాదాపు 15 టు 25 షుగర్ వ్యాధి కోసం అని అంచనా. ఈ వ్యాధి నివురు గప్పిన నిప్పు లాగా మన జీవితాలతో ఆడుతున్న ఈ షుగర్ వ్యాధి గురించి కొంత తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యం. ఈ వ్యాధికి ప్రధానంగా ఆధునికమైన జీవనశైలి ఒక కారణమైతే తగ్గిన శారీరక శ్రమ,పెరిగిన మానసిక ఒత్తిడి, మారిన ఆహారపు అలవాట్లు, గంటల కొద్ది టీవీ ముందు కూర్చోవడం, జన్యుపరమైన దోషాలు, నగరికరణ మొదలైన కారణాల వల్ల డయాబెటిస్ పెరిగే అవకాశం ఉంది.

**ప్ర: షుగర్ వ్యాధి ఎన్ని రకాలు?**

**డాక్టర్:** షుగర్ వ్యాధిలో ముఖ్యంగా రెండు రకాలు ఒకటి ఇన్సులిన్ ఆధారిత వ్యాధి.. సాధారణంగా చిన్న వయసులో వస్తుంది. పూర్తి శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి జరగదు బయట ఇన్సులిన్ మీద ఆధారపడి ఉండాల్సి వస్తుంది రెండవ రకం.. ఇన్సులిన్ అనాధారిక వ్యాధి.. ఇన్సూరెన్స్ ఉత్పత్తి ఉంటుంది కానీ లేదా వినియోగం సరిగా ఉండదు చాలామందిలో కనిపించేది ఈ రకమే

**డయాబెటిస్ తొలి లక్షణాలు ఎలా ఉంటాయి?**

**డాక్టర్:** ఈ వ్యాధిలో తరచూ దాహం, ఆకలి ఎక్కువగా కావడం, పదేపదే మూత్ర విసర్జన కలగడం, నీరసం, మానని గాయాలు, కాళ్లల్లో తిమ్మిర్లు, చర్మం పొట్లు పొట్లుగా ఉండడం, చూపు మందగించడం అయినా కొంతమందిలో ఏ లక్షణాలు కనిపించకపోయినా వ్యాధి ఉండే అవకాశం ఉందని వైద్యుల జనరల్ చెకప్ లో బయటపడవచ్చు.

**ప్ర :నిరక్ష్య ్యం వహిస్తే ఇలాంటి ప్రభావం?**

**డాక్టర్:** రక్తంలో షుగర్ మరియు కొవ్వుశాతం అదుపులో లేకపోతే గుండెపోటు,పక్షవాతం, అందత్వం, లైంగిక సామర్థం క్షీణించడం, రోగ నిరోధక శక్తి తరచు ఇన్ఫెక్షన్ కావడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలుగుతాయి.

**ప్ర: ఎటువంటి సమయంలో వైద్య పరీక్షలు చేపించుకోవాలి?**

**డాక్టర్:** రక్తంలో షుగర్ రెండు నెలలకు, నెలకు వైద్యులు కోరినప్పుడు రక్తంలో కొవ్వు సంవత్సరంలో ఒకసారి లేదా మూడు నెలలకు లేని వైద్యులు కోరినప్పుడు, బ్లడ్ యూరియా క్రియేటనిన్ సంవత్సరానికి ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి లేదా వైద్యులకు వెళ్ళినప్పుడు, ఈసీజీ సంవత్సరానికి లేదా మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్ష సంవత్సరానికి ఒకసారి లేదా వైద్యుల సలహా మేరకు డాప్లర్ టెస్ట్ సంవత్సరానికి లేదా మూడు నెలల ఒకసారి హెచ్ బి, ఏసి మూడు నెలలకు ఒకసారివైద్య సలహా మేరకు, వైద్య సలహా మేరకు కాళ్ల పరీక్ష రోజు ఇంటి వద్ద ప్రతి సందర్భనలో, మైక్రో అల్బుమిన్ యూనియన్ వంటి పరీక్షలను వైద్య సలహా మేరకు నిర్వహించుకుంటే డయాబెటిస్ ఉన్న కొంత వ్యాధితో ఉపసమనం పొందవచ్చు. మధురమైన మొహం పై మొహంతో మాత్రమే కాదు మధురమైన మొహం పై మోహంతో మాత్రమే కాదు మధుమేహంతో కూడా జహజీవనం చెయ్యాలి కామ చేయడం అలవాటు చేసుకోవాలి. ఇలా పాజిటివ్ ఆలోచనలతో వ్యవహరించగలిగితే షుగర్ వ్యాధి వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి దూరంగా నెట్టి వేయవచ్చు.

# సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

**- కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ**



**అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 13:**

సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని, కిసాన్ కఫాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మొండికుంట లో జరిగిన అశ్వాపురం మండలం కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు నీరు చిచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతు కి పడిపోయిందని,అర కొరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు, జిల్లాలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన ఆ కేంద్రాల వద్ద నిబంధన పేరుతో కొనుగోలు చేయడంలో లేదని ఆయన అన్నారు ప్రైవేటు ట్రెడర్స్ రైతుల బలహీనతను ఆసరా చేసుకొని చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకువచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి రైతులు అగచాట్లు పడుతున్నారని కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తేమశాతం 812 శాతం నిబంధనలు, ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన, నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు.వ్యవసాయ మార్కెట్ల ఆవరణం లో సిసిఐ పత్తి కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ,ప్రైవేటు ట్రేడింగ్ ఒకే చోట అందుబాటులో ఉంటుందని జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు ఉండటం వల్ల అక్కడ కొనుగోలు చేయని పత్తి దిరిగి వ్యవసాయ మార్కెట్ కి తీసుకొని వెళ్ళి విక్రయం చేయాలంటే ఆర్థిక నష్టం తోపాటు అనేక వ్యయప్రయాసలకి గురివుతున్నారని అన్నారు.పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు జిల్లా లో 2,27,000 ఎకరాల పత్తి సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని దిగుబడి తగ్గి ధర పడిపోయి వందల కోట్ల రూపాయలు జిల్లా రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు.పత్తి రైతులు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కార్యదర్శి సాంబశివరావు వెంకన్న రాములు అశోక్ రెడ్డి మోహన్ రెడ్డి రాఘవులు వెంకటరమణ దండి రాములు తదితరులు పాల్గొన్నారు




# ఏజెన్సీలోని గౌడ సోదరులకు తీవ్ర అన్యాయం

**- గౌడ సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి**

**- గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్**



**పినపాక ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు న్యాయం జరగాలంటే సొసైటీ హక్కులు పునరుద్ధరించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా కులవృత్తి తాడిచెట్టు ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ సోదరులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వన్ అఫ్ సేవేంటీ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత గౌడ సోదరులు తమ సొసైటీ హక్కులను కోల్పోయి,ప్రభుత్వ సబ్సిడీలతోపాటు,ప్రమాద భీమా,50 సంవత్సరాలు నిండిన గౌడులకు పెన్షన్ వంటి ప్రయోజనాల నుండి దూరమయ్యారని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.గౌడ సోదరులు తాడిచెట్టు పై తమ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ,చెట్టు పైనుండి పడిపోయి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన, వికలాంగులుగా మారిన వారికి ప్రభుత్వ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదని అయన తెలిపారు.సేఫ్టీ కిట్లు మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలోని గీతా కార్మికుల గౌడ సొసైటీలు లేనందున ప్రమాద బీమా నిధుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బార్‌షాప్ టెండర్లలో గౌడ సోదరులకు 15 శాతం కేటాయించినప్పటికీ,ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు బార్ షాపులకు టెండర్లు వేసే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు బార్ షాప్ టెండర్ల వేసే అవకాశం కల్పించాలని ప్రభుత్వన్ని గౌడ సోదరుల తరుపున కరడం జరుగుతుందన్నారు.ప్రమాద బీమాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

# మణుగూరులో బీసీల ధర్మ పోరాట దీక్ష విజయవంతం

**- అన్ని పార్టీలు, కుల సంఘాలు మద్దతు**

**- 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం**

**- బీసీ సంఘాల నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 13:**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు మణుగూరులో ని అంబేద్కర్ కూడలి లో గురువారం బీసీల ధర్మ పోరాట దీక్ష ఒకరోజు నిర్వహించారు.. ఈ దీక్ష కు అన్ని పార్టీలు, కుల సంఘాల నాయకులు సంపూర్ణ సంఘీభావాన్ని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగబద్ధమైన హక్కు. ఈ దేశంలో సమాన హక్కులు సాధించాలంటే బీసీల వాటా తప్పనిసరిగా పెరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలి. బీసీల ధర్మ పోరాటం ఆగదని, రిజర్వేషన్లు సాధించే వరకు కొనసాగుతుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర సోమేశ్వర్ గౌడ్ మణుగూరు మండల బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పెనుగొండ సాంబశివరావు, బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి పొదిలి వీరబాబు.బీసీ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు గుర్రం శ్రీనివాస్, మధు, పొదిల వీరభద్రం, బీసీ సంక్షేమ సంఘంమహిళా మండలి అధ్యక్షురాలు మా శెట్టి కవిత ప్రధాన కార్యదర్శి బింగి రమాదేవి, కోశాధికారి శిరీష, గౌరవ అధ్యక్షురాలు జయమ్మ. విజయమ్మ,జాజుల శ్రీనివాస్ గౌడ్, వెంకటేశ్ యాదవ్, కోమరయ్య గౌడ్, కర్ర శ్రీనివాస్, మంగతా శ్రీను, చింతల సురేష్, కోనాపురం సతీష్, , కలవకుర్తి మల్లేశ్ గౌడ్, చిన్నా నరసింహా యాదవ్, బచ్చల వెంకటేశ్వర్లు, సునీల్ యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో మహా పడిపూజ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 13 :**



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ప్రతిష్టించిన శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి దేవాలయం అర్చకులు బాలాజీ శర్మ నివాసంలో అయ్యప్ప మాలదారులు, భక్తుల మధ్య కోలాహలంగా బుధవారం రాత్రి మహ పడిపూజను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు బాలాజీ శర్మ గురుస్వామి 24వ పడి సందర్భంగా మణికంఠుడికి మహా పడిపూజ ఎంతో వైభవపేతంగా జరిపించారు. ముందుగా మహాపడి పద్దెనిమిది మెట్ల ముందు గౌరమ్మను చేసి కలశ పూజ చేసి, అయ్యప్ప సోదరులైన అగ్రజా గణాధిపతి గణపయ్యకు, సుబ్రహ్మణ్యం స్వామికి అష్టోత్తర నామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం హరిహర పుత్రుడైన అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు బుధవారం కావడంతో ఉదయం పంచామృతాలతో అభిషేకం చేసి కన్నె స్వాములతో పద్దెనిమిది మెట్లపై పెట్టిన దీపాలను వెలిగించారు. శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి ఆలయం అధ్యక్షులు సారంపెల్లి రాంరెడ్డి పీఠం గురుస్వాములు ఎస్వీ నాయుడు, అశోక్ నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప సోదరుల భజన పాటలతో అలరించారు. ఈ మహా పడి పూజ కార్యక్రమంలో గురుస్వాములు భక్తి రంజింప చేసే పాటలు పాడి స్వాములకు ఉత్తేజాన్ని నింపారు. దుర్గామాత, శివయ్య, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు భక్తిలో లీనమై అయ్యప్ప స్వామిని మేలుకొల్పే విధంగా పెడతుల్లు ఆడుతూ నృత్యాల తో పాటు గురు స్వాములు పాడిన భజన పాటలకు మాల ధరించిన స్వాములు, మాల ధరించని భక్తులతో మండపం అంతా అయ్యప్ప శరణు ఘోషతో సందడి వాతావరణంతో నిండింది. అర్చకులు బాలాజీ శర్మ గురు స్వామి దంపతులు రాత్రి 10 గంటలకు మహాపడి వెలిగించిన అనంతరం స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం వివిధ పీఠాల నుండి వచ్చిన గురుస్వాములను శాలువాతో సత్కరించారు.

**- అలవోకగా తీసుకెళ్లేందుకు వీలుగా పదునెట్టెంబడి**

శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి ఆలయం అర్చకులు గురుస్వామి బాలాజీ శర్మ దాతల సహకారంతో పంచలోహ విగ్రహాలు,ఆకర్షణీయంగా పదునెట్టంబడి తయారు చేయించారు. పదునెట్టంబడితో పాటు పంచలోహ విగ్రహాలు కూడా అందిస్తున్నామని అర్చకులు తెలిపారు. మహా పడి పూజలు నిర్వహించుకునే స్వాములు ఎక్కడికైనా అలవోకగా తీసుకెళ్లేందు అనువుగా ఉన్నాయన్నారు. ఎవరికైనా కావాలంటే అర్చకులు బాలాజీ శర్మ వచ్చి ఉచితంగా మహాపడి పూజలు చేస్తానని అర్చకులు తెలిపారు.

# పోలీసుల ధోరణిపై న్యాయవాదులు ఆగ్రహం

**- మణుగూరు కోర్టులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 13:** నిర్మల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాది వాహనంపై పోలీసులు ప్రదర్శించిన ధోరణి పట్ల మణుగూరు కోర్టు బార్ అసోసియేషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం కోర్టు విధులకు దూరంగా ఉండి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కక్షి ధారుని కోర్టులో ప్రవేశపెట్టే క్రమంలో తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న న్యాయవాదిని అడ్డుకోవడంతోపాటు, యూనిఫాంను చూసుకొని న్యాయవాది వాహనాన్ని ధ్వంసం చేసి, భయానక వాతావరణం సృష్టించడం దారుణమన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించడం దారుణమని, న్యాయవాదులను అవమానపరచడం సరైన పద్ధతి కాదని బార్



అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. పోలీసులను ప్రశ్నించిన న్యాయవాది పి అనిల్ ను అవమానపరిచిన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మణుగూరు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు చిర్ర రవికుమార్, కందిమల్ల నరసింహారావు, నగేష్ కుమార్, జాడి చొక్కయ, మేదరమెట్ల శ్రీనివాసరావు, మధు, అంకం సర్వేశ్వరరావు, అశోక్, సావిత్రి, సరస్వతి, సునీత, రమేష్, బిక్కసాని శ్రీనివాస్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ సుపరిపాలన

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, నవంబర్, 13 ప్రభాతవార్త :



ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సుపరిపాలన అందజేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ లోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 07, 15, 16, 17, 18, 22 వార్డుల్లో రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పరిపాలన బాగుందని ప్రజలు కొనియాడుతున్నారన్నారు. బుగ్గ వాగు సైడ్ వాల్ నిర్మాణాన్ని అధికారులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 18 వార్డులో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు తన దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. మున్సిపల్ అధికారులు త్వరగా ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. లేక్ పార్క్ లో స్విమ్మింగ్ పూల్ సేఫ్టీ ఫినిషింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సుందరంగా తయారు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా దేశంలో నే సన్న బియ్యం పంపిణీ చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గత పది ఏళ్లలో రేషన్ కార్డుల గురించి



ప్రజలందరూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇంటికి అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో సుమారు 4 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్కే కే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. సముద్రంలో రాయి విసిరినంత మాత్రాన రాయి మునుగుతుందే తప్ప సముద్రానికి ఏమీ కాదని మరింత ఎగిసిపడుతూ ముందుకు సాగుతుందని కాంగ్రెస్ ను విమర్శించే వారికి పరోక్షంగా ఘాటు తగిలించారు. అభివృద్ధి చేయాలనుకుని ముందుకు సాగే వారు ఎలాంటి విమర్శలను పట్టించుకోరు అన్నారు. అనంతరం మున్సిపాలిటీలో త్రాగునీరు డ్రైనేజీ లైటింగ్ సమస్య లేకుండా చూసుకోవాలని సమస్యలు పునర్వృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులు, స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు యాదలపల్లి అనసూర్య, దమ్మలపాటి వెంకటేశ్వరరావు, జానీ పాషా, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, పర్రె శ్రీనివాస్, బోళ్ళ సూర్యం, సదానందం, జాఫర్, రాజు, సుదర్శన్ కోరి, లక్ష్మణ్, శ్రీదేవి, మొహమ్మద్ ఇబ్రహీం, రమేష్, నవీన్, శ్రీను, సుమిత్,శారదా, పద్మ, లలిత, వీరనాయుడు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అన్ని పంచాయతీలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: సిపిఐ

గుండాల, నవంబర్ 13 ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ గుండాల మండల నాయకులు ఎస్కే సాహెబ్ గురువారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గుండాల మండల కేంద్రంలోని అధిక శాతం రైతులు వర్షాధార పంటలైన మొక్కజొన్న, వరి మీద ఆధారపడ జీవిస్తున్నారని పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాల కారణంగా కొంతమంది రైతులు భారీ నష్టాన్ని చవి చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టానికి పూర్తి స్థాయిలో న్యాయం జరగాలంటే ప్రతి పంచాయతీలోనూ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పండిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఇల్లందు టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త:

పట్టణంలోని ఐతా ఫంక్షన్ హాల్ లో ఈనెల 16న జమీయత్ ఏ ఉలామా ఆధ్వర్యంలో జరగనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇనాయతుల రషీది, హౌస్ బాయ్ ప్రజలను కోరారు. పాత బస్టాండ్ సమీపంలోని మసీదులో గురువారం వైద్య శిబిరానికి సంబంధించిన పత్రాలను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక దగ్గు, అలర్జీ, ఆస్తమా, క్షయ, గురక, నిమోనియా, షుగర్, ఛాతి నొప్పి, గుండె తదితర వ్యాధులకు సంబంధించిన సమస్యలను చూస్తారన్నారు. ఉదయం 8:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ ఇలియాస్,



అమానాతుల్లా, సర్వర్, అఖిల్, ఇబ్రహీం, యాకూబ్, అబ్రార్, అబ్దుల్ రెహమాన్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

## ప్రీ ప్రైమరీ టీచర్, ఆయా పోస్టుల్లో అవకతవకలు

**- వారికి నచ్చిన వారికే పోస్టింగ్‌లు ఇచ్చారు**

**- వివరాలు వెల్లడించిన బాధితులు**

టేకులపల్లి నవంబర్ 13, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని తావుర్యతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ పాఠశాల టీచర్ ఆయా పోస్టుల ఎంపికలో అవకతవకలు జరిగాయని మెరిట్ అభ్యర్థులు బానోతు మంజుల, బొర్రా స్వరూప రాణి అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు..... ప్రీ ప్రైమరీ టీచర్ ఆయ పోస్టులకు అన్ని అర్హతలు ఉన్నా.... ఉద్యోగాలను అనర్హులకు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్టులకు అమ్మ ఆదర్శ కమిటీని వేసి ఆ కమిటీలో మెరిట్ లిస్టులో మమ్మల్ని తీర్మానం చేసి మూడవ స్థానంలో ఉన్న అభ్యర్థికి పోస్టింగ్ ఇచ్చారని ఆరోపించారు. దీనిపై




ఉన్నతాధికారులను వద్దకు పలుమార్లు అడగగా ఎవరు స్పందించలేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి వద్దకు వెళ్లి తమకు అన్ని అర్హతలు ఉన్నాయని, పోస్టింగ్ ఇవ్వలేదని అడగగా...మా ప్రభుత్వం అధికారులు మా మాటే వింటారు.. ఎవరికైనా చెప్పుకోండి అని అన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారి పార్టీ నాయకులు వారికి నచ్చిన వారికి పోస్టింగ్ ఇచ్చారని ఆరోపించారు....ఈ నోటిఫికేషన్ వెంటనే రద్దుచేసి... అర్హులకు పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని బాధితులు కోరారు. స్టేషన్ తడికలపూడి గ్రామస్తులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ..... నిబంధనలకు విరుద్ధంగా ప్రీ ప్రైమరీ స్కూల్లో టీచర్ , ఆయా పోస్టింగ్ లు ఇచ్చారని, స్థానికత లేకున్నా మెరిట్ లేకున్నా పోస్టు ఇచ్చారని ఆరోపించారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. టీచర్ ,ఆయా పోస్టులపై రాజకీయ జోక్యం ఉందని, దీనినీ అధికారులు గమనించి ఈ నోటిఫికేషన్ రద్దు చేయాలని తెలిపారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు రూరల్, నవంబర్, 13 ప్రభాతవార్త :




రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కొ మారారం గ్రామంలో రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతు సంక్షేమానికే పెద్ద పీట వేస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. రైతులు తమ ధాన్యాలను కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. మొక్కజొన్న దెబ్బతిన్న, పురుగులు పట్టిన, తడిసిన ధాన్యం గురించి రైతులు భయందోలన చెందవద్దని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వాటిని ఏదో విధంగా ప్రభుత్వం కొనుగోలు చేసేలా సహకారం అందజేస్తానన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒకటే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఇల్లందులో మాత్రం రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా అమ్మకాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఇల్లందు రికార్డు కొట్టిందన్నారు. మొక్కజొన్నలను పండించడంలో రాష్ట్రంలో నియోజకవర్గ టాప్ లో ఉందన్నారు. రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా ముందుంటానని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సతీష్, ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, సొసైటీ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, డైరెక్టర్ కిన్నెర నరసయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ మచ్చా రమేష్, రావుల రమేష్, బండారి శ్రీను, నాయకులు పులి సైదులు, మండల రాము, సొసైటీ సభ్యులు హీరలాల్ పాల్గొన్నారు.



## సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని ప్రచారం

ఇల్లెందు అర్బన్, నవంబర్ 13, ప్రభాతవార్త:

సిపిఐశతాబ్దిఉత్సవాలముగింపు బహిరంగ సభ ప్రదర్శన జయప్రదం చేయాలని కోరుతూ గడపగడప కు సిపిఐ కార్యక్రమం గురువారం మండలంలో నిర్వహించారు. ఇందులోభాగంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య ఆధ్వర్యంలో సభ విజయవంతం కోసం నిధుల సమీకరణ చేశారు. 21 ఏరియా లోని రవి ఫెర్టిలైజర్ షాప్ యజమాని 10వేల రూపాయలు సిపిఐ సభ విజయవంతం కోసం విరాళం ఇవ్వడం జరిగింది. తర్వాత ఆ ప్రాంతంలోని కార్యకర్తలను పార్టీ సానుభూతిపరులను కలిసి డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగేశతబ్ది ఉత్సవాలముగింపు బహిరంగ సభకు రైతులు వ్యవసాయ కూలీలుచేతి వృత్తుల వాళ్ళు మహిళలు యువకులు విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు రైతులను వ్యాపార



వర్గాలను కలిసి విరాళాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య ఇల్లందు మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, సిపిఐ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, ఆలెం రాఘవేంద్రరావు, గుగులోత్ కృష్ణ, గుడిపల్లి భాస్కర్, తాండ్రలక్ష్మీనారాయణ, వలి, ఖాసీం, జక్కుల కనకయ్య, కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
దమ్మపేట మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే జారె సందర్శించారు. ఈ క్రమంలో యువభారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా, "చదువు వల్లనే నేను ఎమ్మెల్యే అయ్యాను అని చెప్పారు. చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.11,24,500 విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ప్రజల బాధలో నేను కూడా భాగమే, ప్రజలకు సహాయం అందించడం నా బాధ్యత అని చెబుతూ, పేద కుటుంబాలకు ఉపశమనం అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతులు కల్పించాలి:టిపిటిఎఫ్

*అశ్వారావుపేట, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
పండిట్, పిఇటి పోస్టులను అప్‌డేట్ చేసి పదోన్నతులు కల్పించాలని టిపిటిఎఫ్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. అశ్వారావుపేట మండలంలో సున్నం బట్టి, అనంతారం, భీమన్నగూడెం, పెదవాగు




ప్రాజెక్టు, కావడిగుండ్ల, అశ్వారావుపేట ఆశ్రమ పాఠశాలల్లో రెండు రోజుల పాటు పర్యటించి సమస్యలపై ప్రస్తావించారు. పండిట్ పీఈటీల పోస్టులను అప్డేట్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని, డైలీ వేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, వారికి టైం స్కేల్ ఇవ్వాలని, అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, జీవో నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధారంగా న్యాయం చేయాలని కోరారు. అనేక డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్టి లు డైలీ వేజెస్ వర్కర్లు నిరసన తెలియజేయడం జరిగింది.

## పేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### సెంట్రల్ క్లైటింగ్ పనుల పరిశీలన
### ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన జారె
### లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. మండలంలోని వినాయకపురం, వేదాంతపురం





గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జారె పాల్గొన్నారు. కొత్తగా నిర్మించిన గృహాలలో పేద కుటుంబాలు ఆనందంతో సంబరపడ్డారు. అనంతరం జారె మాట్లాడుతూ ఇంటికి ఓ గౌరవం ఉంటుదని, పేదలకు గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ప్రతి అర్హుడికి గృహం కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాయంత్రం అశ్వారావుపేట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ.5,21,500 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని మినీ స్టేడియం, రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులు వివరించగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రోడ్ల విస్తరణ పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, రాంబాబు, వీరభద్రం, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుధా హెర్బల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ళ సుధారాణి ఆధ్వర్యంలో మండలంలోని రేగడ, జిల్లేడు పాక గ్రామాలకు చెందిన ఆదివాసి కుటుంబాలకు రగ్గులు, పిల్లలకు పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందించారు. గురువారం ఆయా గ్రామాలలో పర్యటించిన ఆమె చలికాలంలో పేదరికంతో ఆదివాసీలు చలికి ఇబ్బంది పడుతూ రగ్గులు కొనలేని స్థితిని తెలుసుకుని సుధారాణి తెల్లవారుజామున అనేక ప్రయాసలకు ఓర్చి అక్కడికి వెళ్లి రగ్గులు పంపిణీ చేశారు.



## రైతు నాయకులపై పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేయాలి

*దమ్మపేట, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
కొమరారంలో సిపిఐ ఎంఎల్ మాస్కలైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని అఖిల భారత ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మొక్కజొన్న పొట్ట దశకు రాగానే యూరియా కొరత ఏర్పడి సృష్టించిన దిగుబడి రాక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అరకొరగా పండిన పంట అతివృష్టి మూలాన తడిసి ముద్దయి, రంగు మారి రైతులు నానా పడుతుంటే మాస్కలైన్, ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.2400లకు కొనుగోలు చేయాలని డిమాండ్ తో ఉద్యమాలు చే సినా ఫలితం రాలేదు. మధ్య దళారులు దోచుకుని వెళ్లిపోతుంటే గత్యంతరం లేక ఇల్లందు మండలంలో ప్రధానంగా కొమరారంలో ఆందోళన చేపట్టిన రైతు నాయకులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని అన్నారు. వెంటనే కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.






## సెంట్రల్ క్లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
పట్టణంలో ఏళ్ళు గా సాగుతున్న సెంట్రల్ క్లైటింగ్, రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి పుర ప్రజలను దుమ్ము ధూళి నుండి



కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ప్రభుత్వాధికారులు ను కోరారు. గురువారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లయ్య మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ కారణంగా వాహనాలు రాకపోకలతో ఉత్పన్నం అయ్యే దుమ్ము ధూళి తో పట్టణ ప్రజలు శ్వాసకోస సంబంధ రోగాలకు గురి అవుతున్నారని అన్నారు. ఇటీవల మొంథా తుఫాన్ కు గురై దెబ్బతిన్న ప్రతి,వేరుశనగ,వరి సాగు దారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు తగరం నిర్మల,మురళి, దుర్గారావు లు పాల్గొన్నారు.

## వేదాంతపురం ఆలయ కమిటీ చెర్మన్‌గా గద్దం వెంకటేశ్వరావు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
మండలంలోని వేదాంతపురం గ్రామ అటవీప్రాంతంలో వేంచేసి ఉన్న వన దుర్గంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



గురువారం జరిగింది. చెర్మన్‌గా గద్దం వెంకటేశ్వరరావు, వైస్ చెర్మన్‌గా కూన చిన్నారావు,కోశాధికారిగా దాది సోమరాజు, కార్యవర్గ సభ్యులుగా దాది వెంకటేశ్వరరావు,సంగీత సత్యనారాయణ. ఉప్పాడ హరి, బ్రహ్మానందం, కూనదుర్గారావు, నడది లక్ష్మయ్య, గద్దం రాముడు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాగమణి. యలవర్తి శిరీష. దాది లక్ష్మి కృ.కొయ్యల కమల. పైడిమంగ. దాది రాజేశ్వరి.గద్దం వీరలక్ష్మి కృ. గ్రామ పెద్దకాపు తోట వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సోమని శివ శంకర ప్రసాద్, పైడి లవరాజు పాల్గొన్నారు.

## పేటలో వివాహిత ఆత్మహత్యాయత్నం

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 13 (ప్రభాతవార్త):*
నిద్ర మాత్రలు మింగి వివాహిత ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన గురువారం అశ్వారావుపేటలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుమ్మడివల్లి గ్రామానికి చెందిన తన్నీరు వాసవికి భెర్త మాధవరావుతో గొడవలు జరుగుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు ద్వారా నచ్చజెప్పి ఇద్దరినీ కలిపేవారు. కొన్ని రోజులు బాగానే వున్న మళ్ళీ తన భార్య ని వేధించేవాడు. ఈ క్రమం లో మరల గొడవ పడి గ్రామ పెద్దలు సమక్షంలో కూడా న్యాయం జరగకపోయే సరికి వాసవి కుటుంబ సభ్యులు అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించారు. ఈ క్రమంలో వాసవి నిద్ర మాత్రలు మింగడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అశ్వారావుపేట లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించారు.



# గీత కార్మికుల జీవనాదారంపై గొడ్డలి వేటు..!

**కొండ వనమాలలో తాటి చెట్లు నరికివేత...**
**జీవనోపాధిని కోల్పోయిన గీత కార్మికులు.**
**. ఆదుకోవాలంటూ గ్రీవెన్స్ లో కలెక్టర్కు వినతి...**





*కొణిజర్ల నవంబర్ 13 ప్రభాత వార్త:*

ఈత, తాటిచ్చేట్లే గీత కార్మికుల జీవనాదారమై కల్లుగీసుకొని బ్రతుకుసాగిస్తూ కష్టమే ఐనా కాలం నెట్టుకోస్తున్న తరుణంలో కొందరు స్వలాభాపేక్షతో తాటిచెట్ల పై గొడ్డలి వేటు వేసి నరికడంతో, గీత కార్మికులు రోడ్డున పడే దుస్థితి కొణిజర్ల మండలంలో దాపరించింది. మండలంలోని మారుమూల ప్రాంతం ఆయన కొండ వనమాల గ్రామంలో గీత కార్మికులకు జీవనాధారమైన తాటి చెట్లను కొందరు స్వలాభాపేక్షతో నరికి వేయడంతో, వాటిపైనే ఆధారపడ్డ గీత కార్మికులు బ్రతికేదెట్లాని తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. గ్రామంలోని గీత కార్మికులు జీవన ఉపాధిగా బ్రతుకుతున్నటువంటి తాటి చెట్లను గత కొంత కాలం నుంచి వరుసగా రైతులు తమ పొలాలలోని తాటి చెట్లను నరికి వేయటంతో గీత కార్మికులు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడ్డాయి. గ్రామంలో గీత కార్మికులకు సంబంధించినటువంటి తాటి చెట్లను నరికి వేసే అంశము గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు గీత కార్మికులు తెలిపిన కథనం ప్రకారం కొండ వనమాల రెవిన్యూ పరిధిలోని కల్లుగీత కార్మికులు జీవన ఉపాధిగా బ్రతుకుతున్నటువంటి తాటి చెట్లను గ్రామంలోని రైతులు నిర్లక్ష్యంగా తమ పొలాలలో ఉన్నటువంటి చెట్లను గీత కార్మికులకు సమాచారం లేకుండా నరికి వేయటం పట్ల వారు తీవ్రమైనటువంటి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. గత కొంతకాలం క్రితం గ్రామములో కొందరు రైతులు తాటి చెట్లను నరికి వేశారు. మరల గత రెండు మూడు రోజుల క్రితం మరో ఇద్దరు రైతులు గ్రామంలోని తమ పొలంలోని తాటి చెట్లను నరికి వేయటం పట్ల గీత కార్మికులు తీవ్రమైనటువంటి ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి సంబంధించి ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రామంలోని గీత కార్మికుల తో పాటు ప్రముఖ గౌడ సంఘ నేతలు ఆధ్వర్యంలో తాటి చెట్ల నరికివేత అంశానికి సంబంధించిన నివేదికను గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధించినటువంటి జిల్లా ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించి తమ నాదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించినటువంటి జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు సంబంధించినటువంటి ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి గ్రామంలోని పరిశీలించి సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వటంతో ఇద్దరూ రైతుల పైన ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. గ్రామంలోని కల్లు అవుతున్న తాటి చెట్లను నరికి వేయడంతో రేపటి రోజు ఉపయోగపడే చెట్లు ఆ విధంగా నరికి వేయడంతో తమ జీవనాధారం కోల్పోతున్నామని తమ బ్రతుకు ఆధారమైనటువంటి చెట్లను నరికి వేయటంతో తమ ఎలా బ్రతకాలని గీత కార్మికులు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు. గీత కార్మికులు కల్లుగీస్తున్నటువంటి తాటి చెట్లను తొలగించే హక్కు ఎవరికీ ఉండదని అవి పాడైతే నరికి వేయాలని లేదా పర్మిషన్ ఉండాలని కానీ అటువంటి పర్మిషన్ లేకుండా సమాచారం ఇవ్వకుండా ఎలా నరుకుతారని గీత కార్మికులు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు. గ్రామంలోని సుమారు 70 కుటుంబాలకు పైగా గీత కార్మిక వృత్తిమీద ఆధారపడి కళ్ళు రుతునే దైవంగా భావించి జీవిస్తున్నటువంటి కుటుంబాలను రోడ్డున పడే విధంగా వ్యవహరించి తాటి చెట్లను నరికేసినటువంటి వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వనాన్ని రక్షి ంచాలని ఉపాధి కోల్పోయిన గీత కార్మికులకు న్యాయం చేయాలని వారు ఉన్నతాధికారులకు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనికి సంబంధించి గౌడ సంఘ జిల్లా, రాష్ట్ర నేతలకు కలవడంతోపాటు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి గౌడ సంఘ జిల్లా రాష్ట్ర నేతలు అనేకమంది ప్రముఖులతో కలిసి చెట్లు నరికివేత అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా కళ్ళు వృత్తినే దైవంగా భావించి జీవిస్తున్నటువంటి గీత కార్మికులకు జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా కఠినమైన చర్యలు తీసుకునే విధంగా పెద్ద ఎత్తున వారిని కలవడంతో పాటు భవిష్యత్తులో కూడా ఈ అంశానికి సంబంధించి గీత కార్మిక సంఘాలు అనేకమైనటువంటి గౌడ సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన చేసి ఇటువంటి ఘటనలపైన కఠినమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని గీత కార్మికులు తమ ఆవేదన వ్యక్తపరుస్తూ హెచ్చరిస్తున్నారు.




## నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులు స్లాబ్ వేసుకోవాలి

*కారేపల్లి,నవంబర్13 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి పై కప్పు పూర్తి చేసుకోవాలనిసింగరేణి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అనేక గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు స్లాబ్ వరకు వచ్చాయన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టాయని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. అయితే ప్రభుత్వము అందజేసే పైకంతో పాటు అదనంగా ఇంటి ఖర్చులు తగ్గించుకునే విధంగా పలు సూచనలు చేశారు. ఇటీవల సవరించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ఖర్చులను తగ్గించాలనే ఉద్దేశంతోఇందిరమ్మ ఇంటి నిర్మాణ స్లాబ్ కు ఏదో ఒకవైపు మాత్రమే 6 అడుగులు, మిగతా మూడు వైపుల 2 అడుగులు మాత్రమే ఉండాలి అనే నిబంధనను తీసుకువచ్చారని తెలిపారు. లేని పక్షంలో స్లాబ్ బిల్లు మంజూరయ్యే సమయంలో లబ్ధిదారులు ఇబ్బంది పడే అవకాశం ఉన్నదని తెలిపారు. ఇంటి పెండింగ్ బిల్లులు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతాయని, బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ ధారావత్ నాగేందర్ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు టీ షర్టు పంపిణీ



*కారేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గాదెపాడు ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన టీ షర్టు ఐడి కార్డులను మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు గురువారం పంపిణీ చేశారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తేజావత్ శారద పాఠశాల ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన యుటిఎఫ్ నాయకులు బానోత్ మంగీలాల్ తన కళాశాల స్నేహితులు మను, తృప్తేష్ షా, జయసుధ ల ఆర్థిక సహకారమ్ తో పిల్లలకు టీ షర్ట్ ప్యాంటు, ఐడి కార్డులు సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దాతలు సేవా భావంతో విద్యార్థులకు టీ షర్టు ఐడి కార్డులు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దాతలు గతంలో గాదపాడు ఒడ్డుగూడెం పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.వి.కృష్ణారావు ఏటుకూరు నాగేశ్వరావు హెచ్ఎం తేజావత్ శారద గ్రామ పెద్దలు జి వీరభద్రరావు రంజిత్ కుమార్ సూర్య కుమార్ రామ్మూర్తి ఉపాధ్యాయులు బిక్కు జి కిషన్ మురళి కృష్ణవేణి పరమేష్ రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందని ప్రభుత్వ వైద్యం

**నిధులు లేక అవస్థ పడుతున్న వైరా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్.**
**వంద పడకల హాస్పిటల్ గా అఫ్ గ్రేడ్ చేసినా సరైన వైద్యం అందటం లేదు**
**డాక్టర్లు ఉన్నా వసతులు, పరికరాలు, మందులు లేవు**
**సిపిఐ(ఎం) ఆద్వర్యంలో హాస్పిటల్ సమస్యలపై సర్వే.**

*.వైరా టౌన్ నవంబర్ 13 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గం కేంద్రంలో పేదలకు ప్రభుత్వ వైద్యం అందడంలేదని, బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడంతో వైరా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ అవస్థలు పడుతుందని, వంద పడకల హాస్పిటల్ గా అఫ్ గ్రేడ్ చేసినా ప్రజలకు సరైన వైద్యం అందించటానికి డాక్టర్లు ఉన్నా వైద్యం చేయటానికి సౌకర్యాలు, పరికరాలు లేవని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆద్వర్యంలో గురువారం వైరా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలపై సర్వే చేశారు. సిపిఐ(ఎం) బృందం హాస్పిటల్ మొత్తం పర్యటించి వసతులు, వైద్య సౌకర్యాలను పరిశీలించారు. హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ బాలు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆశాజ్యోతి, డాక్టర్ మాధురి, డాక్టర్ విజయ్ కుమార్, వైద్యం కోసం వచ్చిన పేషంట్లతో మాట్లాడి పలు రకాల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన వైరా నియోజకవర్గంలో పేదల ప్రాణాలను గాలికి వదిలేశారని విమర్శించారు. వైరా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో డాక్టర్లు ఉన్నా వైద్యం చేయటానికి సౌకర్యాలు, పరికరాలు లేవని, ముఖ్యమైన రక్త పరీక్షలు చేయడానికి శాంపిల్స్ ఖమ్మం పంపించి రిపోర్టు వచ్చేవరకు ఎదురు చూడాల్సిన దుస్థితిలో పేదలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందించడం లేదని, డాక్టర్లు, సిబ్బంది కోరత ఉందని, అన్ని రకాల వ్యాధులకు మందులు, ఇంజెక్షన్లు లేవని, మహిళలకు డెలివరీ సమయంలో ఆపరేషన్ చేయాల్సి వస్తే ఆపరేషన్ థియేటర్ లేదని, పసి పిల్లలకు వైద్యం అందించడానికి ఇంక్యుబేటర్ బాక్స్ కూడా లేదని, హాస్పిటల్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరిందని, మహిళలకు బాత్రూం సౌకర్యం కూడా లేదని, బాత్ రూమ్స్ లో చెట్లు మొలిసి చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. డెలివరీలు,



అత్యవసర వైద్యం చేయకుండా ఖమ్మం పంపుతున్నారని తెలిపారు. వైరా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నిధులను వెంటనే కేటాయించాలి, అన్ని రకాల వైద్య సేవలు అందించాలి, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలి, ఆపరేషన్ థియేటర్, ఇంక్యుబేటర్ బాక్స్ ఏర్పాటు చేయాలి, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలి కోరారు, 100 పడకల ఆసుపత్రి నూతన భవనం నిర్మాణం పనులు పూర్తిచేసి అని రకాల సౌకర్యాలు, పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, నాయకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి మల్లికార్జునరావు, మాడపాటి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, చిట్టోజు నాగేశ్వరరావు, దేవబత్తిని నాగేశ్వరరావు, గొడ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలశం చెంబులు వితరణ

*కారేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త*

అయ్యప్ప భక్త బృందం పీఠానికి కారేపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి రాజు దంపతులు ఐదు కలశం చెంబులను గురువారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా గురుస్వాములు దాతకు తీర్థప్రసాదాలు అందించారు. అయ్యప్ప భక్తులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పీఠం గురు స్వాములు పాలిక సారయ్య, రాందాస్, పాలిక శ్రీనివాస్, సంగు సాయి, కేతుమల్ల శ్రీనివాస్, కనక వరప్రసాద్, దంతాల వెంకటేశ్వర్లు, పాలిక రమేష్, ముక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నేటి నుంచి గ్రంథాలయంలో పోటీలు...

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 13 ప్రభాతవార్త: జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రారంభోత్సవం జరుపబడును అని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కే కరుణకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించబడును ఇందులో భాగంగా మొదటి రోజు నవంబర్ 14 ప్రారంభోత్సవ కార్యక్రమం(పిల్లల కార్యక్రమాలు), 15 రోజు పుస్తక ప్రదర్శన, 16 చిత్రలేఖనం, 17 వక్తృత్వపు పోటీ, 18 వ్యాసరచన, 19 మహిళా కార్యక్రమం, 20 బహుమతి ప్రధానోత్సవం ముగింపు కార్యక్రమం జరుపబడునని తెలిపారు. ప్రతి విద్యార్థినీ విద్యార్థులు అన్ని పాఠశాలలు, కళాశాలలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయ వలసి తెలియపరిచారు. పూర్తి వివరముల కోసం 9346382604, 9642600978 సంప్రదించాలని కోరారు.




## ఖమ్మం జీఆర్పీని ఆకస్మిక తనిఖీ చేసిన రైల్వే ఎస్పీ చందన దీప్తి

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త: ఖమ్మం గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ నుసికింద్రాబాద్ డివిజన్ రైల్వే ఎస్పీ చందన దీప్తి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఖమ్మం వచ్చిన రైల్వే ఎస్పి కు ఖమ్మం రైల్వే సీఐ అంజలి, సిబ్బంది స్వాగతం పలికారు. ఎస్పీ వెంట కాజీపేట రైల్వే డీ ఎస్పీ కృపాకర్ ఉన్నారు. రైలులో, రైల్వే స్టేషన్లలో, రైల్వే పరిధిలో పలు నేరాల గురించి తెలుసుకొని తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమం గురించి తెలుసుకొన్నారు. నిత్యం రైల్వే ప్రయాణికుల కోసం, ప్రజల కోసం పనిచేసే వారి అభిమానాన్ని పొందాలని పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని సూచించారు.



## గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్

ఖమ్మం కల్చరల్ నవంబర్ 13 ప్రభాతవార్త: గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం ట్రంకు రోడ్డు ఖమ్మం ను దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఎం రామకృష్ణ కుమార్ గురువారం సందర్శించారు. దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. భక్తులకు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఈవో చుందూరు రామకోటేశ్వరరావు అర్చకులు దాములూరు వీరభద్ర శర్మ దాములూరి కృష్ణ శర్మ ఆలయ సిబ్బంది తోటకూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నివారణపై అవగాహన

దుమ్ముగూడెం ప్రభాతవార్త : టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్లో భాగంగా దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్ రుక్మాకర్ రెడ్డి అధ్యక్షతన ఆక్టివ్ టీబి కేస్ ఫైండింగ్ ప్రోగ్రాం స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుక్మాకర్ రెడ్డి క్షయ వ్యాధి నివారణ పట్ల అవగాహన మరియు క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాలనుంచిదగ్గు, జ్వరం, ఆకలిమందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్ల చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడటం, అలసట, మెడపై కాళ్లపై గడ్డలు రావడం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్ రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయవ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని,క్షయ వ్యాధి అనుమానితుల వద్దనుండి 15 తెమడ శాంపిల్స్ సేకరించారు. ఎక్స్ రే 50 తియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ పుల్లా రెడ్డి విసిట్ చేసి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ రుక్మార్ రెడ్డి, టిబి నోడల్ పర్సన్ సాగర్, టిబి సూపర్వైజర్ రాజు, ఎం ఎల్ హెచ్ పీస్ సుప్రియ,శైలజ, మరియు సాయికుమార్ ఎక్సే టెక్నీషియన్ పాల్గొన్నారు.



## తాలిపేరు కాలువలు వెంటనే బాగు చేయించాలి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** తాలిపేరు ప్రాజెక్ట్ ఎడమ కాలువ పై పనుల నిర్వహణ మరియు రెండవ పంటకు నీటి పంపిని అంశములు చర్చించే నిమిత్తం నడికుడి రెగ్యులేటర్(39.80 కి.మీ) కింద గల ఆయకట్టు రైతులతో నర్సాపురం రైతు వేదికలో భద్రాచలం శాసన సభ్యుడు డా. తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... మా వాటా ప్రకారం ఈసారికి మూడో జోన్ కి నీరు ఇవ్వాలని కోరారు. అదే సమయంలో ఎల్ 4 ఎల్ డి ఫైవ్ కాలువలకు రిపేర్లు చేయించాలని తొలకరి పంట కూడా ఈ కాలువల ద్వారా రైతాంగానికి సరైన నీరు అందక నష్టపోతున్నామని ఎమ్మెల్యేకు, ఈఈ కు తెలియజేశారు. అలాగే కిలోమీటర్ కెనాలకు సంబంధించిన లీకేజీలు రిపేర్ చేపిస్తే తాలిపేరు ఆయకట్టు చివర రైతాంగానికి కూడా నీరు అందుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం గానీ, ఇప్పటి ప్రభుత్వం గానీ రైతు ప్రభుత్వాలు అని చెప్తున్నారు కానీ రైతాంగానికి కావలసిన తాలిపేరు పనులు పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలు కాలంలో తూరుబాక ప్రాంతంలో నీరు రాక కాలువలు కూడా పూడిపోయినయి అని అధికారులు వెంటనే ఈ విషయంపై దృష్టి పెట్టే విధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో యాస శ్రీనివాస్ రెడ్డి, వర్స చిన్నారావు, సోడి శ్రీనివాసరావు, కాటబోయిన వెంకటేశ్వర్లు కాటబోయిన సత్యం గుండె సత్యం గుర్రం వెంకటేశ్వర్లు వేల్పు సింగయ్య వేల్పు పంచమి రావు కుంజా వెంకటేశ్వర్లు కురసం అర్జునతిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను తనిఖీ చేసిన డిఇఓ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా పాఠశాల హెచ్ఎం పద్మజను తెలుసుకున్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించాలని, చదువులో వెనుకబడి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వడ్డించే వంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం

పెనుబల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త:



కేంద్ర పాలకులు రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను దివాలా తీయించడమే వారి లక్ష్యమని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. పెనుబల్లిలో గురువారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రకృతి వైపరీత్యాల నిధులను రాష్ట్రానికి కేటాయించకుండా రైతులు పండించిన కొద్దిపాటి పంటలను కూడా కొనుగోలు చేసే పరిస్థితి చేయడం లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రైతులను సంఘటితంగా కార్మికులను వ్యవసాయ కార్మికులను వారి హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించిన ఉదాహరణ లేబర్ కోడు లు రద్దు, నల్ల చట్టాలను రైతాంగానికి ఆపాదించడం, ఉపాధి హామీ చట్టాన్ని నీరుగాచేలా వ్యవహరించడం ఇందుకు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నూతన సంస్కరణల ఆవిష్కరణ పేరుతో రైతుల ప్రయోజనం కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే దాగున్నాయన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొత్తు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు ఈనెల నిర్వహించనున్న దేశవ్యాప్త ప్రదర్శన ను జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాల్లో విజయవంతం చేయాలన్నారు. నిబంధనలు సడలించి రైతులు పండించిన పత్తిని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో సన్నధాన్యానికి ఇవ్వవలసిన 63 కోట్ల రూపాయల బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని, తడిసిన ధాన్యాన్ని నిబంధనలతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని, సీసీఐ పత్తి కొనుగోలు నిబంధనలను సడలించి రైతులకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ సిపిఎం కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు,, తన్నీరు కృష్ణార్జునరావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిమట విశ్వనాథం, ఖండే సత్యం, తడక మల్ల చిరంజీవి, గుడిమెట్ల బాబు, చిట్టి మోదుల కృష్ణయ్య పాల్గొన్నారు.

## రాజుపేట అంగన్వాడి కేంద్రంలో ఘనంగా సీమంతం, జన్మదిన వేడుకలు

ములకలపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త : ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రాజుపేట అంగన్వాడి కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ ఇచ్చి ఆశీర్వదించారు. తద్వారా వారికి సంప్రదాయ బద్ధంగా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, అంగన్వాడి కేంద్రంలో ఒక బాబు యొక్క పుట్టినరోజు వేడుకను కూడా ఈ కార్యక్రమంలో భాగంగా అత్యంత ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సీతారాములు, సూపర్వైజర్ సామ్రాజ్యం అంగన్వాడీ టీచర్స్ నాగరాణి, శ్రీలత, రమాదేవి, పావని తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం..

**15 రోజులలో మీడియం, ప్రధాన రిజర్వాయర్లలో రొయ్య పిల్లల విడుదలకు చర్యలు**

**కూసుమంచి మండలంలో పర్యటించి పాలేరు రిజర్వాయర్లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి పొంగులేటి**

*కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) :*

పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి, కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని పాలేరు రిజర్వాయర్లో గురువారం చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి 22 నెలల సమయం గడిచిందని, మన పాలనలో పేదలు భరోసాతో తల ఎత్తుకొని తిరిగే విధంగా పాలన సాగిస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మత్స్యకార సోదరులకు ఉపయోగపడే విధంగా నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు పాలేరు రిజర్వాయర్లో 2 సార్లు చేప పిల్లలను విడుదల చేశామని, మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు ఈ సంవత్సరం రాబోయే 15 రోజులలో పెద్ద సైజ్ గల రొయ్య పిల్లలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆర్భాటాలకు పోకుండా నిధులను పొదుపుగా ప్రజా సంక్షేమం కోసం మాత్రమే ప్రభుత్వం వాడుతుందని మంత్రి తెలిపారు. పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలు విడుదల చేస్తున్న సమయంలో మత్స్యకారులు ముఖాలలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి కలిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు 37 లక్షల 97 వేల 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడీవో టీ. జశ్వంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘం నాయకులు, మత్స్యకారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# భావితరాలకు మనం అందించే అతి గొప్ప ఆస్తి విద్య.

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కేజీబీవీ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ అందించేందుకు కృషి.**

**కొక్కిరేణి గ్రామంలో 7 కోట్ల 21 లక్షలతో అభివృద్ధి పనులు మంజూరు.**

**తిరుమలయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి**

*తిరుమలాయపాలెం, నవంబర్ 13(ప్రభాత వార్త)*

భావితరాలకు మనం అందించే అధిక ఆస్తి విద్య మాత్రమేనని, దానికోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు పెడుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్య పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పర్యటించి కొక్కిరేణి గ్రామంలో 3 కోట్ల లక్షలతో తిరుమలాయపాలెం నుండి పోచారం రోడ్డు స్లాబు కల్వర్టు!!నిర్మాణ పనులకు, తిరుమలాయపాలెం గ్రామంలో 61 లక్షలతో చేపట్టిన కెజిబివి భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కేజీబీవీ తిరుమలాయపాలెం మరమ్మత్తు పనులకు 61 లక్షల రూపాయలు మంజూరు చేసుకున్నామని, డైనింగ్ హాల్, గ్రిల్, దోమల తెర, మొదలగు మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చూడాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుమలాయపాలెంలో ఐటిఐ ప్రభుత్వం మంజూరు చేసిందని, దానిని మెయిన్ రోడ్డు వద్ద షిఫ్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అక్కడ భూమి దొరికితే, ఇక్కడ ఖాళీగా ఉండే మూడు ఎకరాలు కేజీబీవీ ప్లే గ్రౌండ్ కోసం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చిన్నారుల బాధలు గమనించి 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంచడం జరిగిందని అన్నారు. భావితరాలకు అందించే ఆస్తిగా పరిగణించి విద్య, వైద్యం రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. 22 నెలల కాలంలో కొక్కిరేణి గ్రామంలో అభివృద్ధి పనులకు 7 కోట్ల 21 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలోని విద్యార్థులు మంత్రి ద్వారా, పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా రెండు రకాలుగా లాభ పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తరపున ఇవ్వలేని కార్యక్రమాలను కూడా పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా సహాయం అందిస్తున్నారని అన్నారు.విద్యార్థులు ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని ఎదిగి గొప్ప స్థాయికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.!!!కేజీబీవీలలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల అదనపు కలెక్టర్ సిబ్బందిని అభినందిస్తూ ఇంటర్ విద్యార్థులలో కూడా ఉత్తీర్ణత పెరగాలని, నీట్ , జెఈఈ పరీక్షలు మంచి ర్యాంకులు సాధించి దేశంలోనే అత్యుత్తమై!!సంస్థలలో సీటు సంపాదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






# తల్లి, తండ్రి, గురువులపట్ల మర్యాదగా మెలగాలి..

**చదువుతో పాటు మంచి విలువలు కలిగి ఉండాలి**

**కూసుమంచి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో**

**ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నిర్వహించిన వ్యక్తిగత, నైపుణ్యాభివృద్ధి తరగతులు కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

*కూసుమంచి, నవంబర్ 13 (ప్రభాతవార్త) :*

అమ్మానాన్నలు, గురువుల పట్ల ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇన్ స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వ్యక్తిగత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..రంజిత్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన నైపుణ్య, అభివృద్ధి శిక్షణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వజ్రం కూడా సానపెడితే విలువ తెలుస్తుందని, అదే విధంగా తల్లిదండ్రుల, గురువుల మీద మనకు ఉన్న ప్రేమ గుర్తుకు వచ్చేలా, మనలోని భావోద్వేగాలను రంజిత్ బృందం తట్టి లేపారని కొనియాడారు. అమ్మ, నాన్నల ప్రేమ చాలా గొప్పదని, మనం గురువులకు ఇవ్వాల్సిన గౌరవాన్ని రంజిత్ చాలా చక్కగా వివరించారని, ఇదే రితీలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. రంజిత్ బృందం అందించే కాన్సెప్ట్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని మంత్రి పేర్కొన్నారు. మనల్ని నిస్వార్థంగా ప్రేమించేది అమ్మ, నాన్న, గురువులు మాత్రమేనని మంత్రి తెలిపారు. నేడు విద్యాసంస్థల్లో అనేకమంది పిల్లలు, యువకులు డ్రగ్స్ ఇతర చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని, డ్రగ్స్ భూతం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, పిల్లలు చెడు అలవాట్ల వైపు ఎట్టి పరిస్థితిలో చూడవద్దని మంత్రి సూచించారు. అమ్మా నాన్నలు మన మీద పెట్టుకున్న ఆశలను గుర్తు చేసుకుంటూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష యసాధనకు విద్యార్థులు కృషి చేయాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకం నిలబెట్టుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ పీ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. మానవతా విలువలు, మనుషులలో సున్నితత్వం మేల్కొల్పాలనే లక్ష యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం సఫలీకృతమైందని అన్నారు. కెరియర్లో పెద్ద స్థాయికి చేరుకోవడం ఎంత ముఖ్యమో మనం అందరం మనుషులుగా విలువలతో జీవించడం అంతే ముఖ్యమని అన్నారు. మంచి సామర్థం గల యువత చెడు మార్గంలో ప్రయాణించడం వల్ల వినాశనం వైపు వెళ్తున్నారని అదనపు కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతో పాటు మంచి విలువలు, సంస్కారం కలిగి ఉండటం చాలా కీలకమని అన్నారు. అనంతరం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జూనియర్ కళాశాలలో చదువుతున్న 34మంది బాలికలకు మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా డెయిరీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**పాఠశాలల సమగ్రాభివృద్ధి జరగాలివచ్చే విద్యా సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తవ్వాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణాల మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**ముదిగొండ మండలం గంధసిరిలో ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం**



**ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్13**

ఇందిరా మహిళా డెయిరీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ముదిగొండ మండలం గంధసిరిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ, విద్యా శాఖ, వైద్య శాఖల అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఇందిరమ్మ మహిళా డెయిరీ లో మొదటి విడతగా గేదెల సేకరణ చేసినట్లు, రెండో విడత క్రింద ఓసి ల నుండి 125 మంది లబ్ధిదారుల ఎంపిక చేసి గేదెల సేకరణ చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అర్హులైన వారిని, పాడి పోషణ పట్ల ఆసక్తి ఉన్న వారిని చేయాలన్నారు. పశుగ్రాసం కోసం పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. క్లస్టర్ల వారిగా ఉన్న పశువులు, రాబోయే పశువులను దృష్టిలో పెట్టుకొని రోజుకు, నెలకు ఎంత పచ్చి గ్రాసం, ఎంత ఎండు గ్రాసం అవసరమో అంచనా వేసి, వాటి సరఫరాకు నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎండుగ్రాసం కు సంబంధించి ప్యాకేజి కవర్లపై ఇందిరా మహిళా డెయిరీ లోగో ముద్రించాలన్నారు. ప్రతి గేదెకు షెడ్డు ఉండేలా, షెడ్డుపై సోలార్ ప్యానల్ ఉండేలా కార్యాచరణ చేయాలన్నారు. కావాల్సిన షెడ్లను ఉపాధిహామీ క్రింద మంజూరుచేసి, పనులు వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. షెడ్లకు అంతటా ఒకే డిజైన్ ఉండేలా మోడల్ డిజైన్ చేపట్టాలన్నారు. పశు సంపద సంరక్షణకు పశు వైద్యశాలలను బలోపేతానికి, కావాల్సిన వైద్యులు, సిబ్బందికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. గేదెల ను పశు వైద్యులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయాలని, ప్రతి గేదెకు ఒక నెంబర్ కేటాయించి, వాటి హెల్త్ కార్డు తయారుచేయాలని అన్నారు. ఇప్పటికే గేదెలు అందించిన లబ్ధిదారులు పాలను విజయ డెయిరీ కి అందిస్తున్నారని, బ్యాంకు కిస్తీ పోనూ, మిగులు మొత్తము ఆదా చేయడానికి బ్యాంకర్లతో సంప్రదించి సేవింగ్స్ ఖాతాలు తెరవాలని అన్నారు. ఖర్చులు పోనూ మిగిలిన సొమ్మును దుబారా చేయకుండా ఆదా చేసుకొనెలా అవగాహన కల్పించాలని, ఈ దిశగా సమావేశాలు పెట్టి, ఆదా డబ్బును ప్రకటించి, ఎక్కువ మొత్తంలో ఆదా చేసిన 1, 2, 3 స్థానాల్లో ఉన్న వారికి బహుమతులు ఇచ్చి, ప్రోత్సహించాలని అన్నారు. మధిర నియోజకవర్గంలో పాఠశాలల సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలానికి 3 పాఠశాలలు ఎంపిక చేసి 800 మంది విద్యార్థులకు సరిపోను సకల వసతుల కల్పన చేసి, ప్రయివేటు పాఠశాలలకు మించి వసతుల కల్పన చేయాలని అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణాకు కార్యాచరణ చేసి ఒక సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లుగా తీర్చిదిద్దాలన్నారు. నిర్మాణం లో ఉన్న కళాశాల భవనాల నిర్మాణాలు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సిరిపురం జూనియర్ కళాశాల, ఐటిఐ, మధిర కళాశాల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. బోనకల్ మండలం లక్షీ ్మపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఈ దిశగా వచ్చే మే మాసానికి లక్ష్యంగా పెట్టుకొని కార్యాచరణ చేయాలన్నారు. మధిర ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. పరికరాల కొనుగోలు ప్రక్రియ పూర్తిచేసి, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వైద్యుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. చింతకాని నర్సింగ్ కళాశాల కు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వైరా ఆసుపత్రికి సెంబంధించి నిధులు మంజూరుకు చర్యలు చేపట్టనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరమ్మ మహిళా డెయిరీ సక్సెస్‌గా నడవడానికి అన్ని చర్యలు చేపడతామన్నారు. పశుగ్రాసం సరిపోను పకడ్బందీగా కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. క్లస్టర్ల వారిగా పశుగ్రాసం సరఫరాకు నిరుద్యోగ యువతకు గుర్తించి, వారికి ఉపాధికల్పనకు చర్యలు చేపడతామన్నారు. పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ఆదేశాల ప్రకారం చర్యలు తీడుకుంటామన్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డీఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ చైతన్య జైనీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మధిర నియోజకవర్గ తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఖమ్మం ఉగ్ర మూలాలపై పాలకుల నిర్లక్ష్యం..!

**ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లాలో భద్రతా శూన్యం!**

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ పాలనపై నెల్లూరి కోటేశ్వరరావు విమర్శలు**



**ఖమ్మం, నవంబర్ 13, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల మత్తులో మునిగి తేలుతూ, ప్రజల భద్రతను పూర్తిగా విస్మరించింది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉగ్రదాడుల మూలాలు ఖమ్మం నగరంలో ఉండటం అత్యంత బాధాకరం, ఆందోళనకరం అని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ప్రారంభమైన నాటి నుంచి ఖమ్మం నగరం స్లీపర్ సెల్స్ కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని, ఈ నిర్లక్ష ్యంల్ల వల్ల భవిష్యత్తులో ఈ నగరం హైదరాబాద్ పాతబస్తీ మాదిరిగా ఉగ్ర అడ్డాగా మారే ప్రమాదం ఉందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సున్నితమైన అంశాన్ని గతంలో అధికారులకు, కాంగ్రెస్ నేతలకు ఫిర్యాదు చేసినా, వారు పెడచెవిన పెట్టారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యంగా ఖమ్మం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, తక్షణమే తమ కమిషన్ల మత్తులోంచి మేల్కొని, ప్రజల భద్రత అనే వాస్తవంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు... ఉగ్ర మూలాలపై పాలకుల మౌనం. దేశంలో ఇటీవల జరిగిన పలు ఉగ్రవాద ఘటనలకు సంబంధించిన మూలాలు ఖమ్మం నగరంలో ఉన్నాయనే నిఘా వర్గాల హెచ్చరికలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై కోటేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన ప్రారంభమైన దగ్గర నుంచీ ఖమ్మం నగరంలో స్లీపర్ సెల్స్ యాక్టివిటీ పెరిగిందనే ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిఘా వైఫల్యాన్ని ఒప్పుకోవట్లేదు. ఇక్కడ ఉన్న కొందరు వ్యక్తులు రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించడం వల్ల, ఇక్కడ జరుగుతున్న కీలక సమాచారం పరాయి దేశాలకు చేరిపోయే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు సంబంధించిన వ్యక్తులు ఖమ్మంలో యథేచ్ఛగా తిరుగుతున్నా పట్టించుకోకపోవడం, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమన్నారు.

ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, జిల్లాలో అభివృద్ధి కుంటుబడింది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా, రాష్ట్రంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించలేక పోయిందని అన్నారు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉగ్ర మూలాలపై దృష్టి సారించి, ఖమ్మం భద్రతకు కట్టుబడి ఉండాలని, లేనిపక్షంలో బీజేపీ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో దొంగల సత్యనారాయణ, గుత్తా వెంకటేశ్వర్లు ,నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేషు, బండారి నరేష్ ,సుదర్శన్ మిశ్రా, రవి రాథోడ్ ,రజినీ రెడ్డి , కృష్ణారావు, సురేందర్ రెడ్డి, సైదేశ్వర్ రావు, రవి గౌడ్, నెల్లూరి బెనర్జీ, బోయినపల్లి సురేష్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యకాలాపాల కట్టడి. అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

నేరాల నియంత్రణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు, దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అవసరం లేకున్న అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న అనుమానిత వ్యక్తులు, వాహనాలు తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా, పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.

# యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### మాఫియాకు కొందరు ప్రజాప్రతినిధుల అం డ ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు

కారేపల్లి నవంబర్ 13 (ప్రభాతవార్త): సింగరేణి మండలం వివిధ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న నియంత్రించే అధికారులే కరువయ్యారు మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అనునిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా పట్టించుకునే వారే లేరా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం నుంచి ప్రతిరోజు జైతం తండా, గేట్ రేలకాయలపల్లి, తవిసిబోడు, చీమలపాడు, మాణి క్యారం, గాడెపాడు, ఎర్రబోడు, గాంధీ నగర్, కొమ్ముగూడెం, ముత్యాల గూడెం గ్రామాల మీదుగా ప్రతిరోజు పదుల సంఖ్యలో తెల్లవారుజామున లేదా, ఉదయం 10 గంటల వరకు ట్రాక్టర్ల ఇసుక అక్రమ రవాణా జరుగు తూనే ఉంటుంది. ఇంత తతంగం నడుస్తున్నా,





కళ్ళముందే ఇసుక అక్రరవాణా జరుగుతున్నా అటు రెవెన్యూఅధికారులు కానీ, ఇటు పోలీసు శావారు కానీ పట్టించుకోవడంలేదనివిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదీగాఅధికారులకు ఎవరైనా ఫోన్ చేస్తే కనీసం పట్టించుకున్న పాపానపోవడం లేదని కొందరు అంటున్నారు. వారికి నెలనెలా మామూళ్ళుముట్ట చెబుతున్నామని సదరు ట్రాక్టర్ వారే చెప్పడం గమనార్హం. ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకుండా, డ్రైవర్లకు లైసెన్సు లేకుండా ట్రాక్టర్ల ద్వారా అక్ర మంగా ఇసుక రవాణా చేస్తున్నా మండల అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఇసుక మాఫియా రెచ్చి పోయి అక్రమంగా ఇసుక రవాణాచేస్తూ అందిన కాడికి దండుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. కొత్త పోడు విషయమై అటవీ శాఖ అధికారులు రోజూ అడవులలో పర్యవేక్షి స్తున్నామని చెబుతున్నా వారికి ఈ అక్రమ ఇసుక ట్రాక్టర్లు కనబడడం లేదా? లేక చూసినా చూడనట్టు ఉంటున్నారా అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులతో పాటు కొందరు ప్రజాప్రతినిధులు, సైతం ఇసుక మాఫియాకు కొమ్ము కాస్తుండ దంతో వారి అక్రమ వ్యాపారం మూడు ట్రాక్టర్లు, 6 ఇసుక దిబ్బలు అన్న చందంగా సజావుగానే సాగుతోందని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులైనా స్పందించి, ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# పంచాయతీ...తెగేదెప్పుడో?

### ఎన్నికలు లేక పడకేసిన పాలన.
### పంచాయతీలకు నిలిచిన15వ ఆర్థిక సంఘం నిధులు.
### అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం.
### అప్పులతో నెట్టుకొస్తున్న గ్రామ కార్యదర్శులు.

ఏన్కూరు,నవంబర్ 13, (ప్రభాత వార్త :గ్రామపంచాయతీలలో ఎన్నికల లేక అభివృద్ధి కొడిగట్టిన దీపములా మారింది.పల్లె ల్లో ఎక్కడ చూసిన పారిశుధ్యం లోపించి..అభివృద్ధికి



అడుగులు పడక అస్తవ్యస్తం గా మారాయి.పంచాయతీలలో పాలకవర్గాల గడువు ముగిసి 20 నెలలు గడుస్తున్న ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేకపోవడం..తరచూ వాయిదాలు పడటంతో పల్లెల్లో మునిపెన్నడు లేని విధంగా అభివృద్ధి ఛాయలు అడుగంటి పోతున్నాయి.వీధి దీపా ల మరమ్మతులకు..పారిశుద్ధ్య నిర్వహణకు..తదితర మరమ్మత్తులకు నిధుల కటక ట సమస్యల గుదిబండగా మారింది.పాలకవర్గాలు ఉంటే చిన్న చిన్న పనులను స ర్పంచులే ముందు ఖర్చు చేసి ఆ తరువాత ప్రభుత్వం నుండి బిల్లులు తీసుకునేవా రు.ప్రస్తుతం ప్రత్యేక ఇన్చార్జులను నియమించిన..భారమంతా కార్యదర్శులపై పడ దంతో గ్రామాల పరిస్థితి అధ్వానంగా మారుతుంది.మేజర్ గ్రామపంచాయతీలోనైతే ఇంటి పన్ను..ఇతర పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఖర్చు పెడుతుండగా 1000 లోపు జనాభా ఉన్న గ్రామపంచాయతీలకు సొంత ఆదాయం లేకపోవడంతో గత ములో పల్లె ప్రగతి కింద ఇచ్చిన ట్రాక్టర్లు సైతం..డ్రైనేజీల పూడిక తీయకుండా డీజిల్ కు నిధులు లేక ట్రాక్టర్లు అన్ని మూలాన పడుతున్నాయి.గతంలో గ్రామ సమస్యలు సర్పంచులకు చెప్పేవారు కాగా గత రెండేళ్లుగా గ్రామపంచాయతీలలో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక పరిష్కరించే నాథుడే కరువయ్యారు.

### నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు..

గ్రామపంచాయతీలలో సుమారు 20 నెలలుగా ఎన్నికలు లేక కేంద్రం నుంచి వచ్చే 1 5వ ఆర్థిక సంఘం నిధులు కూడా నిలిచిపోయాయి.జనాభా ప్రాతిపదికన గ్రామ పం చాయతీలకు నేరుగా మంజూరయ్యే నిధులతోనే అభివృద్ధి పనులతో పాటు మౌలి క వసతుల కల్పనకు అంతో ఇంతో పాటు పడేది.కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు లేని పం చాయతీలకు నిధులు నిలిపివేయడంతో పల్లెలలో అభివృద్ధి ఆశని పాతములా మా రింది.గ్రామపంచాయతీ ట్రాక్టర్ నెలవారి వాయిదాలు చెల్లించలేక డ్రైవర్ల వేతనం ఇ వ్వలేక నిర్వహణ ఆర్థిక భారంతో..పంచాయతీలు అప్పుల భారంగా మారాయి.ఇక గ్రామాలలో గత ఏడాదికాలంగా వీధి దీపాల మరమ్మతులు లేక..కొత్త లైట్లు అమర్చి లేక..బీచింగ్ పౌడర్..దోమల మందు పిచికారి..పైప్ లై న్ లీకేజీలు తదితర సమస్య కు పరిష్కరించలేక గ్రామ కార్యదర్శులు లబోదిబోమంటున్నారు.ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకపోవడంతో..కార్యదర్శులు ఉత్సవ విగ్రహాల లాగానే మారిపో యారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 589 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించా ల్సి ఉంది.సీసీరహదారులు..మురికి కాలువల నిర్మాణం..ప్రకృతి వనాలకు సంబం ధించి రూ.లక్షల్లో బాకీలు పేరుకుపోవడంతో వీటి నిర్వహణ తీరు అధోగతిగా మా రింది.ఎన్నికలు లేకనే అభివృద్ధికి అడ్డంకులు.గ్రామపంచాయతీల నిర్వహణకు కేంద్ర రాష్ట్ర ఆర్థిక కమిషన్ జనరల్ ఫండ్ ముఖ్య ఆధారం కాగా..ఈ నిధులన్నీ నిలిచిపోయాయి. ఇందులో సి ఎఫ్ సి.. హెచ్ ఎఫ్ సి.. ఏడాదికి ఒక్కొక్క వ్యక్తికి రూ. 613 మంజూరు అవుతాయి.అయితే 2024 జనవరి లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో గత ఏడాది ఫిబ్రవరి ఒకటి నుండే గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించారు.ఎన్నికల నిర్వహ ణపై గడువు పెరుగుతుండటం..కోర్టుల్లో ఈ వివాదం తేలకపోవడంతో కేంద్రం సిఎఫ్ సి నిధులను కూడా నిలిపివేసింది.ఎన్నికలు నిర్వహిస్తేనే తమ గ్రామాలు అంధకారం కూపం నుండి బయటపడే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# మత్తు పదార్థాల వాడకాన్ని నిరోధించండి

వైరా టౌన్ నవంబర్ 13 (ప్రభాతవార్త) గురువారం వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగామత్తు పదార్థాల వాడకాన్ని నిరోధించడంలో విద్యార్థులు కీలకపాత్ర వహించాలని కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ (అర్థశాస్త్ర అధ్యాపకులు) శ్రీమతి స్వప్న తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ నవీన జ్యోతి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో మరియు తెలంగాణ పోలీస్ శాఖ వారు సంయుక్తంగా రూపొందించిన సే నో టు డ్రగ్స్ గోడ పత్రికను గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలిసి తెలియని విద్యార్థులు మరియు యువత భవిష్యత్తు జీవితం మరియు ఆరోగ్యం నాశనం అవుతుందని మంచి భవిష్యత్తు





కొరకు విద్యార్థులు యువత వీటి వాడకానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు.డ్రగ్స్ మరియు కల్తీ కల్లును అరికట్టాలని కోరారు.వీటికి వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్యవంతం చేయటంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని కోరారు.కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ అర్థశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి స్వప్న మాట్లాడుతూ తెలంగాణ ఇంటర్మీడియట్ డిపార్ట్మెంట్ సే టు నో డ్రగ్స్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడంలో గట్టిగా కృషి చేస్తున్నట్లు తెలుపుతూ ఈ విషయంపై ఈ నెల11/11/2025 తేదీన హైదరాబాద్ ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో స్టూడెంట్ కౌన్సిలర్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని తెలుపుతూ మనందరం కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలని కోరారు.అనంతరం వైరా పట్నంలో స్థానిక పాన్ షాపు కిరాణా షాపుల యజమానులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పిస్తూ గోడపత్రికలను అంటించడం జరిగింది.మత్తు పదార్థాలు విక్రయించ వద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు స్టూడెంట్ కౌన్సిలర్స్ మరియు కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు అధ్యాపకులు శంకర్, శ్రీమతి స్వప్న, ఏజీఎంసి ఎన్ ప్రసాద్ బాబు, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో జన్ సూన్ వాణి

ఏన్కూరు,నవంబర్ 13, (ప్రభాత వార్త : మండల పరిధిలోని బురద రాఘవాపురం గ్రామపంచాయతీ నందు జన్ సూన్ వా ణి ఆది ఖర్మయోగి జన్ జాతీయ గౌరవ్ వర్ష్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా..గ్రామ పంచాయతీ కార్యాలయం ఆది సేవ కేంద్రం నందు జన్ సూన్ వాణి కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బురద రాఘవాపురం గ్రామ పంచాయతీకి చెంది న గిరిజనులు..ఆదివాసీలు హాజరయ్యారు. ఆదివాసీల ఆవాసాల యొక్క అభివృ ద్ధి ప్రణాళిక పైన చర్చించారు.పలు రకాల




సమస్యల పైన అర్జీలను స్వీకరించి చర్చిం చి పరిష్కారాల కొరకై సంబంధిత అధికారులకు అర్జీలను ఆయా శాఖ అధికారులకు అందజేశారు.భగవాన్ శ్రీ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా.. నవంబర్ 1.నుండి పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని..గిరిజన ప్రాంతాలలో సమ్మిళిత వృద్ధి కొరకై చేపట్టవలసిన చర్యలు.. బ్యాంకింగ్ సేవలు..ఆరోగ్య శిబిరాలు సికిల్ సెల్ ఎనిమియా స్క్రీనింగ్ టెస్ట్ లు ఈ వారోత్సవాల్లో భాగంగా..చేపట్టినట్లు గ్రా మ పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు తెలిపారు.15వ తేదీ బిర్సా ముండా జ యంతి సందర్భంగా జరిగే గ్రామ సభకు ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు


# మాదిరిపురం సీఎస్ఐ భూమి కబ్జా విషయంలో మంత్రిని కలిసిన పాస్టేట్ కమిటీ సభ్యులు..

## .కొందరు దుండగులు సీఎస్ఐ చర్చి భూములు కబ్జాకు ప్రయత్నించారని వినతి పత్రం అందజే!

*తిరుమలాయపాలెం, నవంబర్ 13 (ప్రభాతవార్త):*


వినతి పత్రము

దోర్నకల్ బిషప్ అజరయ్య మినిస్ట్రీస్ పరిధిలోని సిఎస్ఐ భూములను కాపాడాలని కోరుతూ, సీఎస్ఐ పాస్ట్రేట్ కమిటీ సభ్యులు గురువారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిశారు. తిరుమలాయపాలెం మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయితి శివారు మాధిరిపురం సిఎస్ఐ సంఘానికి చెందిన భూములను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందన దామోదర్ రెడ్డి అనే వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి గతంలో కబ్జా చేసే ప్రయత్నం చేయగా, !!సంఘస్తులు అడ్డుకున్నామని, అనంతరం ఇటీవల మరోసారి సంఘానికి సంబంధించిన సెయింట్ బిషప్ అజరయ్య ఎయిడెడ్ స్కూల్, హాస్టల్, కాసా భవనంతో పాటుగా వాటి తాలూకు భూముల పై కన్నేసిన దామోదర్ రెడ్డి జేసిబి సాయంతో మరోసారి కబ్జా చేసి ఆక్రమించే ప్రయత్నం చేయగా, సంఘస్థులు, పాస్ట్రేట్ కమిటీ సభ్యులు అడ్డగించి తిరుగుబాటు చేయడంతో పరారయ్యాడని, సుమారుగా తొంభై సంవత్సరాలుగా సిఎస్ఐ పరిధిలో ఉన్న భూములు సర్వే నెంబర్ 141,142,143 లో 54 ప్లాట్లు ఉన్నట్లుగా దొంగ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన దామోదర్ రెడ్డి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని, గురువారం తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటన సందర్భంగా సంఘ సభ్యులు కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో వేల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని ప్రయోజకులయ్యారని, సీఎస్ఐ చర్చి, కాసా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, కొంత భూమిలో పలు పంటలు సాగు చేశారని, అలాంటి పవిత్రమైన భూములను కబ్జా చేయాలనుకోవడం దారుణమైన చర్య అని సీఎస్ఐ పాస్ట్రేట్ కార్యదర్శి దారా వెంకటరత్నం మంత్రికి వివరించారు. ఎలాగైనా ఈ భూమిని కబ్జా చేయాలని చూస్తున్న వారినుండి భూములను కాపాడాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, పాస్ట్రేట్ సెక్రెటరీ దార వెంకటరత్నం కోశాధికారి పప్పుల మల్లేశం, కమిటీ సభ్యులు ఇరి కళ్యాణ్, సారిక, శ్రీను, బెస్త సంజీవరావు, వీరయ్య, డి శ్రీనివాస్, రాజన్, జినేక, రమ్య, అరుణ, భూశిణి, ప్రసన్న కుమారి, విజయ, ధనమ్మ, మరియమ్మ, లక్ష్మి ౖ, స్వాతి, దివ్యవాణి, స్వామిదాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తల్లిని కబళించిన ఆర్థిక కష్టాలు -

### ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మంత్రికి విజ్ఞప్తి

### బలరాం తండా మహిళ ధరావత్ పద్మ ఆవేదన

*తిరుమలాయపాలెం, నవంబర్ 13(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం బాలాజీ నగర్ తండా గ్రామపంచాయతీ శివారు బలరాం తండాకు చెందిన ధరావత్ పద్మ అనే మహిళ తన కుమార్తె మరణంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ సహాయం కోసం గురువారం తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటిని కలిశారు. పద్మకు ముగ్గురు సంతానం ఉండగా పెద్ద కుమార్తె భూక్య మల్లిక (30)ను కూసుమంచి మండలం గైగొల్లపల్లి గ్రామపంచాయతీ శివారు సంధ్య తండాకు చెందిన భూక్య ఉపేందర్‌కు ఇచ్చి వివాహం జరిపించగా గర్భవతిగా ఉన్న సమయంలో మల్లిక ఆరోగ్యం క్షీ ణించడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని మెడికేర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ బాలింత గుణంతో పాపకు జన్మనిచ్చిన కొద్ది సేపటికే 2024 డిసెంబర్ 12న ఆమె దురదృష్టవశాత్తు మృతి చెందిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుమార్తె ప్రాణాలను కాపాడేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేసినా ఫలితం లేకపోవడంతో పద్మ తీవ్ర నిరాశకు లోనైంది. ప్రస్తుతం తన మనవరాలు అయిన పసిపాపను పోషించడానికి కూడా డబ్బులు లేని స్థితికి చేరుకున్నానని ఆమె వాపోయింది. ఆర్థిక ఇబ్బందులతో బతుకుదెరువు దారుణంగా మారిందని, కనీసం పాప భవిష్యత్తు కోసం అయినా ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని ధరావత్ పద్మ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా ఆయనను కలిసి వేడుకుంది.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

*నేలకొండపల్లి నవంబర్ 13 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సర లైఫ్ సైన్స్ విద్యార్థులు గురువారం ఖమ్మం లోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ నందు గల అటవీ మొక్కల పెంపక కేంద్రం (హైటెక్ నర్సరీ) ను సందర్శించారు. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటన చేశారు. ఖమ్మం అర్బన్ పార్క్ లో గల వివిధ ఔషధ మొక్కలు వాటి ఉపయోగాలు, అరుదైన వన్య జాతి మొక్కలు, జీవ వైవిధ్యంలో భాగంగా వివిధ రకాల నెమళ్లు, తాబేళ్లు, సీతాకోక చిలుకలు వివిధ రకాల పక్షుల గురించి విద్యార్థులకు ఆసక్తికరమైన అంశాలను వృక్ష శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎస్. శ్యామ్ ప్రసాద్, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసకుమార్ విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఈ. రమేష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఈ. జ్యోతి, అటవీ మొక్కల పెంపక కేంద్రం నర్సరీ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు, వాచర్ ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు




## జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండిజిఎంపిఎస్ నేతలు వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 13 (ప్రభాతవార్త):*

ఈనెల 16వ తేదీన ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెం గ్రామం నందు జరుగునున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జియెంపిఎస్)



జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ సంఘం జిల్లా, మండల నాయకులు గురువారం నేలకొండపల్లి మండలం లోని చెరువుమాదారం, అనాసాగరం, ఆచార్లగూడెం ఆరెగూడెం, రాజేశ్వరపురం, నేలకొండపల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మహాసభల కరపత్రాలను వారు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కొండలరావు, మండల కార్యదర్శి ఎడ్ల తిరుపతిరావు, అధ్యక్షులు తెల్లగొర్ల లింగస్వామి, నాయకులు వలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ..

*కొణిజర్ల నవంబర్ 13 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలో గల కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. నేషనల్ ప్రోగ్రామ్స్ ఇంప్లిమెంటేషన్, తదితర వివరాలను స్థానిక మెడికల్ ఆఫిసర్, వైద్యురాలు శారద ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ స్టోర్ రూమ్, స్టాక్ రికార్డులు స్టాఫ్ నర్స్ రజిని ని అడిగి తెలుసుకోని, ల్యాబ్ రికార్డులు పరిశీలించి ప్రతిరోజు ల్యాబ్ టెస్ట్ లు ఎంతమందికి చేస్తున్నారు అని ల్యాబ్ టెక్నీషియన్ వీరయ్య ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఏఎం సెంటర్లో పనిచేస్తున్న ఎల్ఎంహెచ్పిఎస్, ఏఎన్ఎం లు అందరూ డ్యూటీ టైం ప్రకారం 9.30తిలీ లోపు అటెండెన్స్ కచ్చితంగా వేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని. ఎన్డిసి మెడిసిన్స్ కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలని, 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి షుగర్ బిపి తదితర పరీక్షలు నిర్వహించాలని. ప్రజలకు లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ మీద ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని వైద్యులు, సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ వి భాస్కరరావు, కె. రోజా రాణి, హెల్త్ అసిస్టెంట్ డి నరసింహారావు సిబ్బంది ఉన్నారు.

## నాణ్యమైన విత్తనం ఎంచుకుని అధిక ఉత్పత్తి సాధించండి.

### అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల డీన్ కె హేమంత్ కుమార్

*వైరా రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త*

రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపిక ద్వారా అధిక ఉత్పత్తులు సాధించాలని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల డీన్ కె హేమంత్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం వైరా మండలం గొల్లపూడి గ్రామం లో కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వ్యవసాయ శాఖ ఆద్వర్యం లో వరి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వైరా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తన ఎంపిక తో అధిక దిగుబడి సాధించ వచ్చని అన్నారు. గొల్లపూడి గ్రామం లో రైతులు సాగు చేసిన డబ్ల్యు జి ఎల్ 44 రకం వారిని వారు సందర్శించారు. ఈ రకం వరి ధాన్యం సాంబమసూరి రకాన్ని పోలి ఉంటుందని, 10,15 సెంటీమీటర్ల ఎత్తు అధికంగా ఉంటుందని వివరించారు. విత్తన మొక్క జొన్న సాగు చేసే రైతులు విత్తన కంపెనీ, లేదా ఆ కంపెనీ ఏజంట్ల తో పక్కాగా అగ్రిమెంట్ చేసుకుని మాత్రమే విత్తన కొని సాగుచేయాలని స్పష్టం చేశారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల డీన్ కె హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు నాణ్యమైన విత్తన ఎంపికతో అధిక దిగుబడి సాధించ వచ్చని అన్నారు. ఈ సమయం లో వరిని ఆశించిన అగ్గితెగులు, బ్యాక్టీరియా ల నివారణకు అవసరమైన మందులను



సూచించారు. కార్యక్రమం రైతులు మేడూరి రామారావు, తాతా నాగేశ్వరరావు, ఎస్ కె సైదా, కుంటముక్కల ఆనంద్, అవంతేంని రాఘవయ్య, పాల్గొన్నారు.